ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609, Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుప్రభ
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
గురువారం 23 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 291 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రజా అభిమాన్ని తిరిగి పొందాలనే తాపత్రయం అభినందనీయం




● 4లో

### దావోస్‌లో ఒక్కరోజులోనే తెలంగాణకు రికార్డు స్థాయి

# పెట్టుబడులు

-45,500 కోట్ల మేర సన్ పెట్రోకెమికల్స్ ఒప్పందం

- -నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగులో ప్రాజెక్టులు
- -నగరంలో 10వేల కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ రెడీ
- -800 కోట్లతో జేఎసడబ్ల్యూ యూపీఎస్ యూనిట్
- -హైటెక్‌సిటీలో 3.2 లక్షల చదరపుటడుగుల్లో
- -హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్.. 5 వేల ఉద్యోగాలు
- - పారిశ్రామికవేత్తల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి
- -తెలంగాణలో డ్రైపోర్ట్ నిర్మించి, దాన్ని మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం చేస్తామని వెల్లడి





హైదరాబాద్, జనవరి 22 (అక్షరం న్యూస్)

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికపై తెలంగాణ కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా.. ఒకేరోజు రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వాటిలో ముఖ్యమైనది.. ఇంధన రంగంలో దేశంలోనే పేరొందిన సన్ పెట్రో కెమికల్స్ సంస్థ రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ జలవిద్యుత్తు, సౌర విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు చేసుకున్న రూ.45,500 కోట్ల ఒప్పందం. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బుధవారం సమావేశమయ్యారు. అనంతరం కంపెనీ కొత్త పెట్టుబడులు ప్రకటించింది. సీఎం రేవంత్ సమక్షంలో దావోస్ సదస్సులో రాష్ట్రప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలోని నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పుతామని కంపెనీ ప్రకటించింది. ఈ మూడు ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3400 మెగావాట్లు. వీటికి 5440 మెగావాట్ల సామర్థ్యం ఉండే సౌర విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది.

ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని కంపెనీ తెలిపింది. తెలంగాణ ఆవిర్భావం అనంతరం నుంచి ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావడం విశేషం. కాగా.. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో

మిగతా 2లో..

# అందరికీ ఇస్తాం.. కంగారు పడొద్దు



హైదరాబాద్, జనవరి 22 (అక్షరం న్యూస్)

అర్హులందరికీ రేషన్ కార్డుల ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు

మిగతా 2లో..



# రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దు.

## ప్రకాష్‌కు కాళేశ్వరం కమిషన్ చురక

హైదరాబాద్, జనవరి 22 (అక్షరం న్యూస్)

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈరోజు విచారణకు నీటిపారుదలరంగ నిపుణులు వి. ప్రకాష్ విచారణకు హాజరయ్యారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రకాష్ అఫిడవిట్ ఇచ్చారు. అఫిడవిట్‌పై కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ చేసింది. మీ ఆలోచనలు అఫిడవిట్‌లో పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. లేదని సమాధానం ఇచ్చారు.

మిగతా 2లో..





# ఐటీ సోదాలు..

## కీలక అంశాలు వెలుగులోకి

హైదరాబాద్, జనవరి 22 (అక్షరం న్యూస్)

టాలీవుడ్‌లోని పలువురు ప్రముఖుల ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తోన్న విషయం తెలిసిందే. ఐటీ సోదాల్లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్వాహకులు రవిశంకర్, నవీన్‌లను ఐటీ అధికారులు విచారించారు. పుష్ప 2 మూవీ బాక్స్ ఆఫీస్ వద్ద భారీ లాభాలు రాబట్టినట్లు ఐటీ గుర్తించింది. వసూళ్లు తగ్గట్టుగా ఐటీ చెల్లింపులు జరగలేదని ఐటీ నిర్ధారణకు వచ్చింది. మైత్రి మూవీ మేకర్స్ బ్యాంక్ లావాదేవీలను ఇన్‌కంటాక్స్ అధికారులు పరిశీలిస్తున్నారు.

మిగతా 2లో..




### మేఘా కంపెనీతో రేవంత్ సర్కార్ 3 కీలక

# ఒప్పందాలు

### రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 11 వేల జాబ్స్



హైదరాబాద్, జనవరి 22 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మేఘా ఇంజనీరింగ్ కంపెనీతో మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది. 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటుకు పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) పై సంతకాలు చేసింది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో మేఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ కృష్ణారెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.11 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. నిర్మాణ దశలో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత అదనంగా మరో 250 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

# బస్సు డిపోల ప్రైవేటీకరణపై క్లారిటీ ఇచ్చిన యాజమాన్యం..!



హైదరాబాద్, జనవరి 22 (అక్షరం న్యూస్)

ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. ఈ ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ఎలక్ట్రిక్ బస్సుల పేరిట రాష్ట్రంలోని ఆర్టీసీ డిపోలు ప్రైవేట్ సంస్థల పరిధిలోకి వెళ్లిపోతున్నాయనే దుష్ప్రచారం పూర్తి అవాస్తవమని పేర్కొంది. ఎలక్ట్రిక్ బస్సుల మెయిన్‌టనెన్స్, చార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతాయని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రజలకు సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోంది. అన్ని డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా ఇతర బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని టీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈవీ పాలసీ ప్రకారం హైదరాబాద్ తో సహా వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ,

### గ్రామసభ గొడవలన్నీ బీఆర్ఎస్

# చేయించినవే


రేషన్ కార్డులపై మంత్రి సీతక్క కీలక కామెంట్స్



### హైదరాబాద్‌లో కొత్తగా హెచ్‌సీఎల్

# టెక్ సెంటర్ ఏర్పాటు..

త్వరలోనే 5 వేల ఐటీ జాబ్స్!



## దావోస్‌లో ఒక్కరోజులోనే తెలంగాణకు రికార్డు స్థాయి

# పెట్టుబడులు..!

ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం.. నిరుడు దావోస‌లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. ఈ ఒప్పందంతో రాష్ట్ర యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు రావడంతోపాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయన్నారు.

400 మెగావాట్ల సామర్థ్యంతో..

తెలంగాణలో రూ.10 కోట్ల పెట్టుబడితో కృత్రిమమేధ డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు.. కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతామని ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్‌తో దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలురాయి గా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ ఒప్పందంతో ఐటీ సేవల సామర్థ్యం పెరుగుతుంద ని, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని పేర్కొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణలో ఐటీ సేవల ప్రమాణాలు మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి అన్నారు. అమెరికా కేంద్రంగా రక్షణ రంగంలో వివిధ ఉత్పత్తులు తయారుచేసే ప్రముఖ కంపెనీ జేఎసడబ్ల్యూ.. రాష్ట్రంలో రూ. 800 కోట్ల పెట్టుబడులు పెడతామని.. అధునాతన అన్‌మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (యూఏవీ) తయారీ యూనిట్ ఏర్పాటుచేస్తామని ప్రకటించింది.

అలాగే చెన్నైలో ప్రారంభమై ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన దిగ్గజ ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్.. హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్‌తో సీఎం రేవంత్ చర్చల అనంతరం కంపెనీ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లకు సంబంధించి కొత్త సెంటర్ ఏర్పాటు చేయనుంది. హైటెక్ సిటీలో 3.2 లక్షల చదరపుటడుగుల విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటుచేస్తామని, దీంతో దాదాపు 5వేల మంది ఐటీనిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయని కంపెనీ తెలిపింది. కాగా.. ప్రపంచస్థాయి వసతులతో కొత్త కేంద్రాన్ని ఏర్పాటుచేస్తామని సీఈవో విజయ్ కుమార్ తెలిపారు. తాజా నిర్ణయంతో నగరంలో హెచ్‌సీఎల్ కేంద్రాల సంఖ్య ఐదుకు పెరగనుంది.

తెలంగాణలో డ్రైపోర్ట్

తెలంగాణలో డ్రై పోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని.. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పో ర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దావోస‌లో ప్రపంచ ఆర్థిక వేదిక, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ భేటీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. “తెలంగాణ అంటేనే బిజినెస్.. భారీ వ్యాపార అవకాశాలున్న రంగాల్లో పెట్టుబడులతో రండి.. పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ప్రభు త్వం రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతుంది” అని రేవంత్ పేర్కొన్నారు. ప్రపంచస్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యసాధనకుసహకరించాలని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశా లు హైదరాబాద్‌లో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. విద్యుత్తు వాహనాలపై తాము ప్రత్యేకంగా దృష్టి సారించామని.. ఆ వాహనాలపై రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశామని వివరించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజారవాణా వ్యవస్థలో 3 వేల విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. అనంతరం నిర్వహించిన మరో సమావేశంలో.. ట్రిలియన్ మొక్కలు నాటడమే లక్ష్యంగా ఏర్పడిన ‘ట్రిలియన్ ట్రీ ఉద్యమానికి సీఎం మద్దతు తెలిపారు. ఇందులో భాగస్వామిని అవుతానంటూ ప్రమాణం చేశారు.

ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశా లు హైదరాబాద్‌లో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. విద్యుత్తు వాహనాలపై తాము ప్రత్యేకంగా దృష్టి సారించామని.. ఆ వాహనాలపై రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశామని వివరించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజారవాణా వ్యవస్థలో 3 వేల విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. అనంతరం నిర్వహించిన మరో సమావేశంలో.. ట్రిలియన్ మొక్కలు నాటడమే లక్ష్యంగా ఏర్పడిన ‘ట్రిలియన్ ట్రీ ఉద్యమానికి సీఎం మద్దతు తెలిపారు. ఇందులో భాగస్వామిని అవుతానంటూ ప్రమాణం చేశారు.

## హైదరాబాద్‌లో కొత్తగా హెచ్‌సీఎల్

# టెక్ సెంటర్ ఏర్పాటు..

వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు, హెచ్?సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సివిజయకుమార్‌తో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది.

హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది. దీంతో దాదాపు 5,000 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటీలో ప్రతిభా వంతులైన నిపుణులతో ఇప్పటికే హెచ్?సీఎల్ గ్లోబల్ నెట్? వర్క్? సెంటర్? గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని హెచ్?సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్ అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో హెచ్?సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్? రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్ గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్‌లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు అన్నారు. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలని హెచ్?సీఎల్ టెక్ ప్రతినిధులను కోరారు. ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. 2007 నుంచే హెచ్?సీఎల్ హైదరాబాద్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా తమ క్లయింట్లకు సేవలను అందిస్తోంది. కొత్త కేంద్రంతో హైదరాబాద్ లో హెచ్?సీఎల్ మొత్తం అయిదు సెంటర్లను విస్తరించనుంది.

# బస్సు డిపోల ప్రైవేటీకరణపై క్లారిటీ ఇచ్చిన యాజమాన్యం..!

సూర్యాపేట, తదితర ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ రూట్లలో ఎక్కువగా ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ తిప్పుతోంది.

కేంద్రప్రభుత్వ ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుపాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్(ఫేమ్)-1 స్కీమ్‌లో భాగంగా 2019 మార్చిలో 40 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్ధతిన ప్రవేశపెట్టింది. పుష్పక్ పేరుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మార్గంలో ఈ బస్సులను సంస్థ నడుపుతోంది. ఆ బస్సుల మెయిన్‌టనెన్స్, చార్జింగ్ మినహా ఆపరేషన్స్ అంతా టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి.

2023 మార్చిలో కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఎలక్ట్రిక్ బస్ ప్రోగ్రాం(ఎన్‌ఈబీపీ) కింద 550 ఇంటర్ సిటీ ఎలక్ట్రిక్ బస్సులకు, 500 సిటీ బస్సులకు సొంత టెండర్ ద్వారా ఆర్డర్ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. వాటిలో 170 సిటీ, 183 జిల్లాల బస్సులు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. ప్రైవేట్ సంస్థల జాప్యం వల్ల మిగతా ఎలక్ట్రిక్ బస్సులు రావడంలో ఆలస్యం జరుగుతోంది. మిగిలిన బస్సులు ఈ ఏడాది మే నెల వరకు సంస్థకు అందజేస్తామని ప్రైవేట్ సంస్థలు తెలిపాయి. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆరు డిపోలతో పాటు వరంగల్-2, కరీంనగర్-2, నిజామాబాద్-2 డిపోల్లో ఈ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని టీజీఎస్‌ఆర్టీసీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంలో దేశవ్యాప్తంగా అవలంభిస్తోన్న ఈవీ పాలసీనే 2019 నుంచి టీజీఎస్‌ఆర్టీసీ అమలు చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సులను నేరుగా కొనాలంటే వ్యయంతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ మేరకు గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్(జీసీసీ) పద్ధతిన అంటే బస్సు తిరిగే కిలోమీటర్ల ప్రకారం కంపెనీలకు చెల్లింపులు చేయడం జరుగుతుందని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.

ప్రతి డిపో పరిధిలో రూరల్, అర్బన్, తదితర భిన్నమైన రూట్లు ఉంటాయి. ఎలక్ట్రిక్ బస్సులను అన్ని రూట్లలో తిప్పడం సాధ్యపడదు. ఎలక్ట్రిక్ బస్సులు తిరిగే కిలోమీటర్ల సామర్థ్యాన్ని బట్టి రూట్లను సంస్థ గుర్తిస్తుంది. ప్రతి డిపోలోనూ ఎలక్ట్రిక్, డీజిల్ మిశ్రమం ఉంటుంది. ప్రైవేట్ అద్దె బస్సుల మాదిరిగానే ఎలక్ట్రిక్ బస్సులన్నీ టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడుస్తాయి. ఆ బస్సుల ద్వారా వచ్చే టికెట్ ఆదాయం నేరుగా సంస్థకే వస్తోంది. ఒప్పందం ప్రకారం తిరిగిన కిలోమీటర్ల లెక్కన కంపెనీలకు నగదును చెల్లిస్తుందని టీజీఎస్‌ఆర్టీసీ తెలిపింది.

సంస్థలో కొత్త బస్సుల కొనుగోలు జరగడం లేదనడంలో వాస్తవం లేదన్న టీజీఎస్‌ఆర్టీసీ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు 2,500 కొత్త బస్సులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. ఆర్టీసీలో కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టామని, ఖాళీగా ఉన్న 3,038 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చిందని తెలిపింది. అందులో 2 వేల డ్రైవర్ పోస్టులున్నాయి. పోలీస్ నియామక మండలి, టీజీపీఎస్సీ, తదితర సంస్థల ద్వారా త్వరలోనే నియామక ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు తెలంగాణ ఆర్టీసీ తెలిపింది. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనంపై అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ తన నివేదికను ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించవల్సి ఉంది. దీని ఆధారంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇదిలావుంటే, ఎలక్ట్రిక్ బస్సుల పేరిట ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ ప్రయత్నాలంటూ కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తోన్న ఈ ప్రచారాన్ని నమ్మొద్దని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజ్ఞప్తి చేసింది.

# ఐటీ సోదాలు..

దిల్ రాజ ఇల్లు, కూతురు హన్సితా రెడ్డి, సోదరుడు నర్సింహ రెడ్డి, నిర్మాత శిరీష్ ఇంట్లో సోదాలు కొనసాగుతున్నాయి. భారీ బడ్జెట్ మూవీ గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం రెండు మూవీల ఆదాయ వ్యయాలపైనా ఐటీ విచారణ చేస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ వారం రోజుల్లో రూ.203 కోట్లు వసూళు చేసినట్లు గుర్తించారు. వచ్చిన లాభాలకు చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ శాఖ గుర్తించింది. మరోవైపు పుష్ప 2 చిత్ర దర్శకుడు సుకుమార్ ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. పుష్ప 2 నిర్మాణంలో సుకుమార్‌కు షేర్లు ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు.

హైదరాబాద్‌కు హన్సితా రెడ్డి

దిల్‌రాజు కుమార్తె హన్సితా రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. రెండు రోజులుగా జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో వెంటనే హైదరాబాద్ రావాలని దిల్ రాజ్ కూతురుకు ఐటీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో హైదరాబాద్‌కు వచ్చిన ఆమె.. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా జూబ్లీహిల్స్‌లోని నివాసానికి చేరుకున్నారు. హన్సితా రెడ్డిని ఐటీ అధికారులు విచారిస్తున్నారు. విచారణ ఇప్పటికే ఇంట్లో డాక్యుమెంట్లను ఐటీ స్వాధీనం చేసుకుంది. హన్సిత రెడ్డి నిర్మించిన చిత్రాలకు సంబంధించి ఆదాయ వ్యయాలపై ప్రశ్నిస్తున్నారు. ఈరోజు రాత్రి వరకు ఐటీ సోదాలు కొనసాగనున్నాయి.

రెండో రోజు కూడా...

కాగా.. హైదరాబాద్‌లో రెండో రోజు ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఎస్వీసీ, మైత్రి, మ్యాంగో మీడియా సంస్థల్లో తనిఖీలు జరుగుతున్నాయి. సినిమాలకు పెట్టిన బడ్జెట్‌పై అధికారులు ఆరా తీస్తున్నారు. పుష్ప-2 బడ్జెట్, వచ్చిన ఆదాయంపై అధికారులు ఆరా తీశారు. ఐటీ రిటర్న్ భారీగా ఉండడంతో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. నిన్న కూడా టాలీవుడ్‌లోని పలువురు ప్రముఖుల నివాసాలపై ఐటీ అధికారులు దాడులు చేశారు. మంగళవారం నాడు తెల్లవారుజాము నుంచే ఐటీ దాడులు షురూ అయ్యాయి. మొత్తం ఎనిమిది చోట్ల దాదాపు 55 ఐటీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేసింది. ప్రముఖ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు , శిరీష్ , దిల్ రాజు కూతురు హన్సిత రెడ్డి ఇళ్లలో సోదాలు జరిగాయి. మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు సంబంధించి మైత్రి నవీన్, సీఈఓ చెర్రీ ఇళ్లు, కార్యాలయాలు, వారి భాగస్వాముల ఇళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అలాగే దిల్ రాజు భార్య తేజస్విని తీసుకెళ్లి బ్యాంకు లాకర్లు తెరిపించారు. ఈరోజు మరికొన్ని డాక్యుమెంట్లను వారు పరిశీలిస్తున్నారు. అలాగే ఎస్వీసీ ఆఫీస్‌కు దిల్ రాజును తీసుకెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## అందరికీ ఇస్తాం..

# కంగారు పడొద్దు

అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి.గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున అప్లికేషన్లు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్లకు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి.

# మేఘా కంపెనీతో రేవంత్ సర్కార్ 3 కీలక ఒప్పందాలు

అవసరమైన ఉద్యోగుల నియామకాలకు కంపెనీ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కూడా నిర్వహిస్తుంది. ఈ చర్చల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 లక్ష్య సాధనలో పాలుపంచుకునేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు మెఘా కంపెనీ అధినేత ప్రకటించారు.దీంతో పాటు మెఘా కంపెనీ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు మరో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తెలంగాణ అంతటా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ సిస్టమ్ ప్రాజెక్టును స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూపై సంతకాలు చేశాయి. రాష్ట్రంలో ఎంపిక చేసిన ప్రదేశాలలో100 ఎంవీహెచ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ వ్యవస్థను ఈ కంపెనీ అభివృద్ధి చేస్తుంది. దీనికి రూ.3000 కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చింది. దీంతో రెండేండ్లలో వెయ్యి మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 3 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఇంధన నిల్వ, గ్రిడ్ స్థిరత్వం, పీక్ లోడ్ నిర్వహణలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుంది.

మెఘా కంపెనీ పర్యాటక రంగంలోనూ పెట్టుబడులకు ముందుకొచ్చింది. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్ ఏర్పాటు కు చేసేందుకు మెఘా కంపెనీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన మౌలిక సదుపాయాల సంస్థ భాగస్వామ్యంతో ఈ రిసార్ట్ ను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్ల పెట్టుబడి పెడుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే దాదాపు రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. ఇక మేఘా పెట్టుబడి నిర్ణయాలను పరిశ్రమల మంత్రి డి శ్రీధర్ బాబు స్వాగతించారు.

# రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దు.

కమిషన్‌కు సపోర్ట్ చేయడానికి తాను అఫీడవిట్ ఇచ్చినట్లు ప్రకాష్ తెలిపారు. కమిషన్‌కు బయట వ్యక్తుల సపోర్ట్ కోరుకోవడం లేదని.. రికార్డులు అధికారిక డాక్యుమెంట్స్ సహకారం ఉందని కమిషన్ స్పష్టం చేసింది.కమిషన్ ముందు రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దని చురకలంటించినట్లు తెలుస్తోంది. అధికారికంగా రికార్డులు డాక్యుమెంట్స్ ఉంటే మాత్రమే మాట్లాడాలి, చెప్పాలని కమిషన్ స్ట్రాంగ్‌గా చెప్పినట్లు సమాచారం. ప్రాణహిత చేవెళ్లను కాలేశ్వరం ప్రాజెక్టుగా ఎందుకు మార్చారని.. తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్‌ను మేడిగడ్డకు ఎందుకు మార్చారని కమిషన్ ప్రశ్నించగా.. ప్రజల డిమాండ్ - నీటి లభ్యత మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని ప్రకాష్ తెలిపారు. రిటైర్డ్ ఇంజనీర్ల ఎక్స్‌పర్ట్ కమిటీ మేడిగడ్డ బ్యారేజీకి వ్యతిరేకంగా రిపోర్ట్ ఇచ్చింది కదా? కమిషన్ అడిగిన ప్రశ్నకు.. మేడిగడ్డ వద్ద కట్టొద్దని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ చెప్పలేదని ప్రకాష్ సమాధానం ఇచ్చారు. 2016లో హరీష్, ఈటెల, తుమ్మల ఆధ్వర్యంలో సబ్ కమిటీ కాలేశ్వరం ప్రస్తావన తేలేదు కదా? అన్న కమిషన్ ప్రశ్నకు... వారిచ్చిన ప్రాజెక్టుల రిపోర్టు ఆధారంగానే నీటి లభ్యత అంశాన్ని బేరీజ్ చేసుకుని కాళేశ్వరం నిర్మాణం జరిగిందని నీటిపారుదలరంగ నిపుణులు వి. ప్రకాష్ సమాధానం ఇచ్చారు.

కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత ప్రకాష్ మాట్లాడుతూ.. మేడిగడ్డ ప్రాజెక్టుపై కాళేశ్వరం కమిషన్‌ను తప్పుదో పట్టిస్తున్నారన్నారు. మేడిగడ్డ కట్టవద్దని రిటైర్డ్ ఇంజనీర్స్ ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్ట్ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ కూడా అలాంటి అభిప్రాయం వ్యక్తం చేయలేదన్నారు. ప్రజల డిమాండ్, ఎక్స్పర్ట్ ఇంజనీర్ల అభిప్రాయాలను గత ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందని తెలిపారు. తన అభిప్రాయాలను కాళశ్వరం కమిషన్ సానుకూలంగా స్పందించిందని ప్రకాష్ పేర్కొన్నారు.

## గ్రామసభ గొడవలన్నీ బీఆర్ఎస్

# చేయించినవే

విషయం తెలిసిందే. అయితే గ్రామసభల్లో లబ్దిదారులు ఆందోళనకు దిగారంటూ వస్తున్న వార్తలపై మంత్రి సీతక్క స్పందించారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. నిన్న మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని.. కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని స్వయంగా బీఆర్ఎస్ పత్రికలోనే చెప్పారన్నారు. అంటే కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగింది.. అది కూడా టీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. అంటే 96 శాతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుందన్నారు.

ఉద్దేశపూర్వకంగానే గొడవలు...

పదేళ్ల తర్వాత గ్రామ సభలు కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారని.. గ్రామ సభల్లోనే అర్హులని గుర్తిస్తున్నామని తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని విమర్శించారు. ఫామ్ హౌస్‌లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని.. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని టీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని.. ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని స్పష్టం చేశారు.

ఆందోళన వద్దు..


గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ చేత కానితనం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. పది సంవత్సరాల్లో అన్నీ సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు అని ప్రశ్నించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారని.. కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలకు ఎలాంటి సహాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ హయాంలో అద్భుతాలు ఏమి జరగలేదన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకే సారి అమాంతంపైకి రాలేదన్నారు. టీఆర్ఎస్ పాలనకు ముందు కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి , ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి.. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందని చెప్పుకొచ్చారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం టీఆర్ఎస్‌కు అలవాటు అంటూ మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ఇది నిరంతర ప్రక్రియ

సీఎం వచ్చాక బీసీ కమిషన్ రిపోర్ట్ ఆమోదం అవుతుందని.. రిపోర్ట్ దాదాపుగా పూర్తి అయిందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు త్వరగా నిర్వహిస్తామన్నారు. కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని తెలిపారు. స్కీమ్‌లకు అప్లికేషన్లు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. పాలన చేత గాదు అని తమ మీద విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పాలించ లేదా అని ప్రశ్నించారు. పదవులు మీద ఉన్న ఆకాంక్ష.. ప్రజల మీద బీఆర్ఎస్‌కు లేదన్నారు. కేటీఆర్ అందరికి రైతు బంధు ఇవ్వాలని అంటున్నారని.. 500 ఎకరాలు ఉన్నోళ్లకు రైతుబంధు ఇవొద్దని తమ ప్రభుత్వం అనుకుంటుందన్నారు. గ్రామ సభలో ప్రదర్శించే జాబితా మీద ప్రజల అభిప్రాయాలు తీసుకుని లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. నిజమైన పేద వారికి పథకాలు అందాలని.. అర్హులలో పార్టీలు చూడటం లేదన్నారు. చాలా కాలం నుంచి రేషన్ కార్డులు లేవని.. అందుకే ప్రజల్లో కొంత ఆందోళన కనిపిస్తోందని అన్నారు. అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని.. అర్హులందరికీ అందే వరకు కొనసాగుతూనే ఉంటాయని మంత్రి సీతక్క మరోసారి స్పష్టం చేశారు.

# రామగుండం కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 200 మొబైల్ ఫోన్లను (సుమారు 25,68.997లక్షల విలువగల) బాధితులకు అందజేసిన కమిషనర్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న/ దొంగాలించబడిన సెల్ ఫోన్ ల స్వాధీనంకు సంబందించి సిపి గారి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కమలాకర్ గారి నేతృత్వంలో రామగుండము కమీషనరేట్ సీసీఎస్, ఐటీ సెల్ బృందాలు స్వాదినం చేసుకొన్నా సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న / దొంగలించబడిన సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను రామగుండము పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారి చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు.

ఈ సందర్భంగా సిపి CEIR గురించి వివరిస్తూ....లి దొంగతనం కాబడిన కానీ లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల ఆచూకీ కోసం సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, లిరామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 5280 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో ఇప్పటి వరకు 1538 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందనిలి, గత కొంతకాలంగా సిసిఎస్ ,ఐటి సెల్ పోలీసులు శ్రమించి మరో సుమారు లి200లి ల సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రామగుండము పోలీస్ కమీషనరేట్ లో తేది 19-04-2023 నుండి ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకం అయ్యిందని ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నా, మొబైల్ ఫోన్ పైనే ఆదారపడుతున్నామని అన్నారు. ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్ లను వెతికి పెట్టడానికి కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ %జజు×= (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER ) అనే అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు అట్టి మొబైల్ ఫోన్ పట్టుకోవాడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. CEIR పోర్టల్ అనేది ప్రజలకు వారి మొబైల్ ఫోన్లు పోయిన లేదా దొంగిలించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసులకు తెలియజేసి, వాటిని తిరిగి పొందేందుకు సహాయపడుతుంది. పోర్టల్‌లో ఎంటర్ చేసిన ఫోన్ వివరాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్‌వర్క్‌లలో ఉపయోగించగలగకుండా బ్లాక్ చేస్తుంది, దీంతో ఆ ఫోన్ వాడటం కష్టమవుతుంది. ఈ విధానం వల్ల చోరీలు తగ్గే అవకాశం ఉంది మరియు ఫోన్లు తిరిగి పొందడం సులభమవుతోంది అన్నారు. ఫోన్ యజమానులు తమ ఫోన్లు తిరిగి పొందినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ మీట్‌లో పాల్గొన్న వారు, పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, తమ జీవితాలలో ఈ సాయాన్ని చాలా విలువైనదిగా అభివర్ణించారు.మొబైల్ ఫోన్ రికవరీ లో పాల్గొన్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్ఐ లు ఏ మధుసూదన్ రావు కే నరేష్, బి జీవన్, ఎం చంద్రశేఖర్, ఎం శివకేశవులు, ఎన్ శ్రీధర్, బి భూమన్న, ఎన్. శామ్యూల్ పాల్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ దేవేందర్, ప్రేమ్ సింగ్, సత్తయ్య, హేమ సుందర్,, దేవేందర్, కానిస్టేబుల్స్ రాజమౌళి, విష్ణు, జి సతీష్, జయచంద్ర, బి శ్రీనివాస్, భరత్, ఐటీ సెల్ కోఆర్డినేటర్ కో- ఆర్డినేటర్ హెడ్ కానిస్టేబుల్ రాము, బి.రమేష్, వి. రాజేందర్ లను సీపీ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 14 వార్డు ప్రజపాలనల్లో ఇందిరమ్మఇల్లు, రేషన్ కార్డుల, లబ్ధిదారులకు పథకాల గురించి వివరిస్తున్న పమ్మి అశోక్

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 22 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ 14 వార్డు ప్రజపాలనల్లో పాల్గొని ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల, లబ్ధిదారులకు పథకాల గురించి వివరిస్తున్న.పమ్మి అశోక్..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొట్టమొదటిగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ప్రధాన ఎజెండాగా తీసుకొని త్వరితగతిన అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనే ఆలోచనతో ముందుకు పోతుందని, ఈరోజు ప్రజా పాలన గ్రామసభల్లో ఎవరైతే లబ్ధిదారులు వచ్చారో వారందరికీ పథకాలు అందిస్తూ ఇంకా రానివారు ఎవరైనా ఉంటే అధైర్య పడకండి ఇది నిరంతర కార్యక్రమం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి స్కీములను అందిస్తామని ఈ సభా ముఖంగా భరోసా ఇస్తున్నాము.., తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇళ్ళు, రేషన్ కార్డులు, అందిస్తుందని ప్రజాపాలన గ్రామ సభ ఏర్పాటు చేసి లబ్ధిదారుల పేరు ప్రకటించి ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ కెసిఆర్ పరిపాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అన్నాడు, ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు, పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పని కూడా చేయకుండా పదేళ్లు కాలయాపన చేసి రాష్ట్రాన్ని దోచుకున్నారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే అది చూసి వార్వలేక గ్రామ సభలలో కొంతమంది గుత్తేదారులను పెట్టుకొని గొడవలకు దారితీస్తున్నారు తస్మా జాగ్రత్త అని ఈ సందర్భంగా బీఆర్ఎస్ గుత్తేదారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్డా,దారెల్లి కోటయ్య , గుగులోత్ రాము , దారావత్ వెంకటేశ్వర్లు, పమ్మి వెంకయ్య, కరిశ తిరుమలరావు, అధికారులు



మున్సిపల్ కమిషనర్ చింతా వేణు, వార్డ్ ఆఫీసర్ గుగులోత్ రవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

# ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న.. ఎమ్మెల్యే విజయ్



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 22 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు బుధవారం పాల్గొన్నారు అధికారులు నమోదు చేస్తున్న సమాచారాన్ని పరిశీలించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన జనవరి 26 నుండి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కరెంటు బిల్లులు కట్టలేక ఇబ్బంది పడ్డ ప్రజలకు 200 యూనిట్ల విద్యుత్ మాపీ చేసి సుమారు 80 శాతం మంది ప్రజలు కట్టే విద్యుత్ బిల్లు ప్రభుత్వం భరిస్తుందని గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలందరికీ ఎంతో ఇబ్బంది పడ్డారని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు లేని వారందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వడం జరుగుతుందని ఇల్లు లేని వారికి సొంత ఇంటి స్థలం ఉంటే 5 లక్షలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించడం జరుగుతుందని మండల కేంద్రంలో ఉన్న 278 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇక్కడ ఇల్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నప్పుడు చేసిన వాగ్దానాలన్నీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చడం జరుగుతుందన్నారు భూమిలేని నిరుపేదలందరూ ఉపాధి హామీలో సంవత్సరానికి 20 రోజుల పని దినాలు చేసి ఉంటే వారికి ప్రభుత్వం ఆరు నెలకు 6000 చొప్పున 12000 ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గత ప్రభుత్వంలో ఈ నియోజకవర్గంలో రైతులు పండించిన వడ్లకు ఐదు కిలోల నుంచి 20 కిలోల వరకు క్వింటాలకు కట్ చేసి రైతులను నిలువున ముంచింది అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ నియోజకవర్గంలో రెండు పంటల వరి ధాన్యముకు గింజ కటింగు లేకుండా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయించి రైతులను ఆదుకున్నాను అన్నారు. ఈ నియోజకవర్గంలో సన్న వడ్లకు 52 కోట్లు రైతులకు బోనస్ పడ్డాయని, మిగిలిన రైతుల మరో ఆరు కోట్ల 40 లక్షల బోనస్ త్వరలో పడుతుంది అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి ఈ రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పు భారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద ఎలాంటి పన్ను వేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడు అన్నాడు. టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నాతోపాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కష్టపడుతున్నాడని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ ను సభాముఖంగా అభినందించారు. ఎస్సారెస్పీ కాలువ కు మరమతుల చేసేందుకు 49 లక్షలు ప్రతిపాదనలు చేయడం జరిగిందని కాల్వ షటర్ కోసం 29 లక్షలు కూడా మంజూరికి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కానుకూలంగా స్పందించారని, ఈ మరమ్మతులు పూర్తయితే 200 క్యూసెక్కుల నీరు ఎస్సారెస్పీ కాల్వ ద్వారా హెూస్సేన్ మియా వాగులోకి కేవలం మూడు రోజుల్లోనే వచ్చి పెద్దరాతుపల్లి వరకు సాగునీరు అందుతుంది అన్నారు. మేము ప్రజా పాలకులను కాదు సేవకులమని ఎప్పుడు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసిల్దార్ ఎండి వకీల్, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగెటి రామచంద్రం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచ్ లు ఆడెపు శ్రీదేవి రాజు, మాదాసి సతీష్, యువజన సంఘం మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్), జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ యాదవ్ , మాజీ మార్కెట్ చైర్మన్ జిన్న రామచంద్ర రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం, మాజీ ఉపసర్పంచ్ సుధాటి కరుణాకర్ రావు, మాజీ ఎంపీటీసీ బంగారి రమేష్,తులా మనోహర్ రావు,రానవేన శ్రీనివాస్, క్రాంతి, ఎనగంటి నవీన్, తాండ్ర సురేష్, వొడ్నాల రమేష్, మద్దుల నరేష్, మోటం రాజశేఖర్, బందెల శ్రీనివాస్,మరియు ఎంపీ ఓ కిరణ్ గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీయూ డబ్ల్యూ జె (ఐజేయు) డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..





**ఖమ్మం,స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరంన్యూస్)**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే -ఐ జే యు )డైరీ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం తన చాంబర్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ పనితీరును ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ,
జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ,స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు మైసా పాపారావు ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాలరావు, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మైనుద్దీన్ ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధన చారి,కళ్యాణ్, సత్యనారాయణ, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు నడక సాధన తో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ.





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ లో బుధవారం విశ్రాంత పోలీసు అధికారులకు
ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరములో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్య విషయమై చాలా జాగ్రత్తలు తీసుకోవాలని. కనీసం అరగంట నడక సాధన లేదా యోగా చేయాలని షుగర్ వ్యాధిగ్రస్తులు తప్పకుండా గుండెకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విశ్రాంత పోలీసు అధికారులకువారి కుటుంబ సభ్యులకు లాభాపేక్ష లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పేర్ల హర్ష తేజని సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్చముతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో
రిటైర్డ్ సీఐ సుధాకర్ రావు , రిటైర్డ్ ఎస్సైలు రామచంద్ర రాజు, రాజమణి,ఇస్మాయిల్,
అహ్మద్ మరియు మహబూబ్ అలీ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గొల్లపూడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అరహులకు ఇవ్వాలి..

### వైరా సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 22 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ట ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ,అలాగే రేషన్ కార్డులు పథకాల గురించి గొల్లపూడి గ్రామంలో గ్రామ ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించినారు .ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు గురించి పరిపాలన అధికారి లిస్టు చదువుగా లిస్టులో ఉన్న పేర్లు మొత్తం గతంలో ఇల్లు ఉన్న వారికే మంజూరైనాయని, ఈ లిస్టు ఒకవైపే నడిచిందని ఇది అసలైన లిస్టు అర్హులది కాదని సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు అధికారులను నిలదీశారు.

ఈ లిస్టు ను రద్దు చేస్తూ మరోసారిగొల్లపూడి గ్రామంలో రీ సర్వే చేసి ఇందిరమ్మ ఇల్లు నిజమైన అర్హులకు మంజూరు చేయలి అని వినతి పత్రం అందజేశారు. అసలైన అర్హులు కీ రాకపోగా అర్హత లేని వారి పేర్లు లిస్ట్ లో చేర్చి చదివారని వీటిని వెంటనే రిజెక్ట్ చేసి రీసర్వే చేసి అర్హులైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు
చేయలి గ్రామసభలో గ్రామ పరిపాలన అధికారి గకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంజిని పోయిన తిరుమలయ్య, వెంపటి పరశురాములు, కంజనుబోయిన రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన...

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.. ప్రారంభోత్సవాలు నిర్వహించిన మంత్రి..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఇల్లందులో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాగబోయిన గూడెం వరకు 1.5 కిలోమీటర్ల బీటి రోడ్ రెండు కోట్ల ఆర్ నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోటి రూపాయలతో నిర్మించిన డిజిటల్ గ్రంథాలయాన్ని మంత్రి ప్రారంభించారు. తర్వాత నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బుగ్గ వాగు సుందరీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఇల్లందు పట్టణంలోని 22వ వార్డు లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు మరియు మున్సిపల్ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పాకాల రోడ్డులో సెంట్రల్ లైటింగ్ మంత్రి ప్రారంభించారు. నూతనంగా నిర్మిస్తున్న స్విమ్మింగ్ పనులను ఆయన పరిశీలించారు. 23వ వార్డులో 1.31 కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి శంకుస్థాపన చేశారు.

# భూఅక్రమణ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

**రెవెన్యూ రికార్డు లలో తిరిగి మా పేర్లు నమోదు చేయండి**

**మడిపల్లి గ్రామ సభలో రెవెన్యూ అధికారుల కు బాధిత కుటుంబ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ విజ్ఞప్తి.**




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 22 అక్షరం న్యూస్ :**

మా భూములను అక్రమంగా పట్టా చేసుకున్న వారికి రైతు భరోసా నిలిపి వేయాలని, భూ ఆక్రమణ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, పాత రెవెన్యూ రికార్డు ల ఆధారంగా తిరిగి మా పేర్లు నమోదు చేయాలని కోరుతూ బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మడిపల్లి గ్రామ పంచాయతీ వద్ద జరిగిన గ్రామ సభలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని బాధిత కుటుంబానికి చెందిన తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మడిపల్లి గ్రామంలో మా తండ్రి అయినా తొడుపునూరి రాజయ్య, మా పెద నాన్న భార్య కీ.శే. తొడుపునూరి రత్నమ్మ లకు సంబందించిన సర్వే నెంబర్ 56, 57 లలో ఉన్న 2 ఎకరాల 8 1/2 గుంటలు వ్యవసాయ భూమి ని,అదే గ్రామానికి చెందిన మహ్మద్ మిస్బాయొద్దిన్, కొక్కుల శంకర్ లు అక్రమంగా పట్టా చేసుకున్నారని, దీని పై ఎన్నో సార్లు రెవెన్యూ అధికారుల కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి అక్రమ పట్టాను రద్దు చేసి రెవెన్యూ రికార్డుల లలో తిరిగి మా పేర్లు పాత రికార్డు ల ఆధారంగా నమోదు చేసి, అక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆక్రమణ దారులకు రైతు భరోసా నిలిపి వేయాలని కోరుతూ రెవెన్యూ అధికారుల కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేత



**మద్నూర్ / జనవరి 22 (అక్షరం న్యూస్ –కామారెడ్డి)**

కామారెడ్డి జిల్లా మద్నూర్ తహసీల్ కార్యాలయ ఆవరణలో పెద్ద శక్కార్గ గ్రామానికి చెందిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామ్ పటేల్ తెలిపారు. బుధవారం రోజున పెద్ద శక్కార్గ గ్రామానికి చెందిన నలుగురు లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు స్వామి, రామ్ పటేల్ చేతుల ద్వారా చెక్కులు కుటుంబ సభ్యులకు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కు రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చినటువంటి హామీలను నేరుగా ప్రజలకు అందె విధంగా ప్రజా పాలన విధానం కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారం తో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు స్వాతరీగా అందటం సుఖ సంతోషం అనీ నాలుగు కుటుంబ సభ్యులు సంతోష వ్యక్త పర్చడం జరిగింది.చెక్కుల పంపిణి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌలవార్ హన్మాండ్లు స్వామి, రామ్ పటేల్ (పెద్ద శక్కార్గ ), యువ నాయకుడు బాలు షిండే, లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైరా 13వ వార్డులో ప్రజా పాలనలో ప్రజల వినతుల స్వీకరిస్తున్న వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా,23 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ నందు ప్రజా పరిపాల గ్రామ సభలో ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలను మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ చింతా వేణు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఇటికల భాస్కరరావు, వార్డ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది. వార్డ్ లోని ప్రజలందరూ తదిరులు పాల్గొన్నారు.

## పలు గ్రామ సభలలో పాల్గొన్న తహసీల్దార్ ముజిబ్

**మద్నూర్ /జనవరి 22(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టుతున్న ప్రజా పాలన గ్రామ సభలను మద్నూర్ మండల తహసీల్దార్ ముజిబ్ పాల్గొనడం జరిగింది. బుధవారం రోజున మండలంలో నిర్వహించిన చిన్న శక్కార్గ , సోముర్, ధన్నూర్ గ్రామ సభలలో తహసీల్దార్ ముజిబ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీల ఆధ్వర్యంలో ప్రజల యొక్క ఫిర్యాదులను తీసుకోవడం జరిగింది. గ్రామాలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహ జ్యోతి పథకం కొరకు లబ్దిదారుల వద్ద ఉన్నటువంటి ఖాళీ స్థలాలను పరిగనించి వారికి సంక్షేమ పథకలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరు లో పేర్లు రాని కుటుంబాలు ప్రజా పాలన లో నూతన దరఖాస్తులు అప్లై చేసుకోవాలని కోరారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన సభలో గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఆహార విధానంతో దీర్ఘకాలిక వ్యాధులను సైతం తగ్గించుకోవాలి..

**సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ**





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరంన్యూస్)**

ఆహార విధానంతో దీర్ఘకాలిక వ్యాధులను సైతం తగ్గించుకోవచ్చుని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ విషయంలో ఆయుర్వేద వైద్యం హితోధికంగా దోహదపడుతుందన్నారు. నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆరోగ్య డైట్" కార్పొరేట్ కార్యాలయంలో ఆయుర్ కల్పిట సిరప్ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో షుగరు, బీసీ, థైరాయిడ్, ఒబిసిటీ వంటి అనారోగ్య సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. వీటన్నింటిని మన ఆహార విధానాలతో నయం చేసుకోవచ్చన్నారు. ఈ పరిస్థితులలో "ఆహారం మాది ఆరోగ్యం మీది" అనే నినాదంతో 2017లో మొదలైనటువంటి ఈ ఆహార ఉద్యమంఆరోగ్య డైట్ కౌంటర్ అందిస్తున్న ఆయుర్వేద వైద్యంతో మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. బి12, డి విటమిన్ సమస్యతో బాధపడుతున్న తాను ఈ ఆరోగ్య డైట్ ద్వారా ఫలితం పొందానని జెడి లక్ష్మీనారాయణ చెప్పారు.ఆరోగ్య డైట్ సృష్టికర్త లక్ష్మణ్ పూడి మాట్లాడుతూ..రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా ఈ ఆహార విధానం దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. ఈ ఆహార విధానాన్ని జేడీ పాటిస్తున్నారని చెప్పారు. షుగర్, సొరియాసిస్, ఒబెసిటీ సమస్యలతో బాధపడే వారందరు ఆరోగ్య డైట్ ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చుని అన్నారు.

## మండల మహిళా సమాఖ్య ఆఫీస్ మధిరలో ఇందిరా మహిళ డైయిరీ అవగాహన..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 22 (అక్షరంన్యూస్)**

బుధవారం మండల మహిళా సమాఖ్య ఆఫీస్ మధిరలో ఇందిరా మహిళ డైయిరీ (ఐ ఎమ్ డి) కార్యక్రమాల గురించి తెలుసుకోనటానికి వరంగల్ మరియు హన్మకొండ జిల్లాల నుండి అడిషనల్ డి ఆర్ డి ఓ కార్ సుదీర్ హన్మకొండ మరియు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు దాస్, అనిల్ కుమార్, శ్రీకాంత్, సరిత వరంగల్ జిల్లా నుండి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు గీతారాణి, సురేష్ , తదితరులు రావడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ అధిషనల్ డి ఆర్ డి ఓ నూరుద్దీన్ , ఇందిరా డైరీ ఏ పి ఎమ్ . జె లక్ష్మణరావు మధిర మండల ఏపిఎం ఎం .శ్రీనివాసరావు ఇందిరా మహిళా డైయిరి అధ్యక్షురాలు కే అన్నపూర్ణ , లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఓ తదితర అధికారుల సపోర్ట్ సహాయ సహకారాలతో మధిర నియోజకవర్గంలోని దశల వారీగా స్వయం సహాయక సంఘాల్లోని ఐ ఎమ్ డి కి సభ్యత్వం వాటాధనం చెల్లించిన సభ్యులందరికి వారి కుటుంబాల జీవనోపాదులు కల్పించి పెంచడానికి మరియు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మధిర ఎమ్ ఎమ్ ఎస్ అధ్యక్షురాలు కృష్ణ వేణి, డి సి ఓ ఆఫీస్ పర్సన్ ఇంచార్జిఅసిస్టెంట్ రిజిస్ట్రార్ కొండల్ రావు మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏపిఎంలు, సీసీలు, డైరీ సి సి లు, ఐ ఎమ్ డి కమిటీ సభ్యులు తదితరులున్నారు.



## ఎంపీడీవో కు వినతిపత్రం

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 22 అక్షరం న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన చిరు వ్యాపారులు బుధవారం మండలంలోని ఎంపీడీవో రామ్మోహనచారి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వినతి పత్రంలో వాళ్లు తెలియజేస్తూ మండల కేంద్రంలోని నీలకంఠ చెరువు ప్రధాన రహదారి ఇరుపక్కల ఉపాధి కల్పించుకొని గత సంవత్సరాలుగా 1985 నుండి జీవన కొనసాగిస్తున్నారని 2017 లో గ్రామపంచాయతీ పాలకవర్గం నీలకంట చెరువు శిఖర కుటుంబీకులకు నోటీసులు ఇచ్చి సంబంధిత అధికారులతో తొలగించడం జరిగిందని నీలకంఠ చెరువు 367 సర్వేనెంబర్ 91-6 ఎకరాల భూమిని సర్వే చేయించి అందులో ఉన్న పక్క కాడలను తొలగించగలరు మా యొక్క స్థలాలు ఇప్పించగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎనగందుల సంతోష్, వొడ్నాల రాజయ్య, చేరాల శంకర్, ఎండి ఇబ్రహీం, జె సారంగపాణి, గోలి సుధాకర్, దండి అజయ్, ఎండి ఖదీర్, ఎండి గోరిమియా, నామని వెంకటేష్ పాల్గొన్నారు

## ప్రజా అభిమాన్ని తిరిగి పొందాలనే తాపత్రయం అభినందనీయం

**రెండు రోజుల్లో పదవి దిగిపోతూ కూడా ఇంకా ప్రజలకు ఏదో చేయాలనే తపన**

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజా ఆశీస్సులు మీ పైన ఉండాలనేది నా ఆకాంక్ష**

**ఇల్లందు మున్సిపల్ పాలక వర్గాన్ని ఉద్దేశించి మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు**

**జనరల్ బాడీ సమావేశానికి హాజరు**

**సీఎం చొరవతో 76 జీవో సమస్య పరిష్కరిస్తానని హామీ**





**ఇల్లందు జనవరి 22 (అక్షరం న్యూస్)**

ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని .... మీకు పంచిన ప్రేమ అభిమానాలను తిరిగి పొందాలనే తాపత్రయం అభినందనీయమని ఇల్లందు మున్సిపల్ పాలకవర్గాన్ని ఉద్దేశించి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. ఇల్లందు నియోజకవర్గంలో బుధవారం పర్యటించిన మంత్రి ఇల్లందు మున్సిపాలిటీలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ .... మరో రెండు మూడు రోజుల్లో మున్సిపల్ కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తుందని అయినా కూడా ఇంకా తమ తమ వార్డుల్లో పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరించాలని తమను అభ్యర్థించడం మంచి పరిణామమని తెలిపారు. ఎవరు అవునన్నా కాదన్నా ఇల్లందు మున్సిపాలిటీ ఇంతగా అభివృద్ధి చెందడానికి ముఖ్య కారణం ఇప్పటి మున్సిపల్ పాలక వర్గానిదేనన్నారు. అభివృద్ధిలో కౌన్సిలర్లు చూపించిన పట్టుదల రాష్ట్రంలోని మిగిలిన మున్సిపాలిటీలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ వారే తిరిగి కౌన్సిలర్లుగా ఎన్నిక అవ్వాలని ఆకాంక్షించారు. ఇందుకోసం తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 76జీవో సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇల్లందు పట్టణం వ్యాప్తంగా అన్ని వార్డుల్లో త్వరలోనే సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ , డీఎస్పీ సమన్వయంతో ఈ పని పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సందర్భంలో ఇప్పటి వరకు వారు చేసిన సేవలను అభినందిస్తూ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లను మంత్రి పొంగులేటి శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగ చేసుకోవాలి

**అనిశెట్టిపల్లి గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 22 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించు గ్రామసభలలో రెండవ రోజు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మీదేవి పల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామసభ తీరు, దరఖాస్తు ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భంగా గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను సభకు చదివి వినిపించారు. అర్హుల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయి అన్నారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను, అనర్హులను గుర్తించడానికి మరియు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు గ్రామ సభలలో కానీ ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీ చలపతిరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ఆందోళన చెందొద్దు, అర్హులందరికీ

## ప్రభుత్వ పథకాలు అందుతాయి.. బీపీ నాయక్

**గ్రామసభల వద్ద నాయక్ హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు..**
**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 22 (అక్షరంన్యూస్)**

బోనకల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన ఆరు హామీలలో భాగంగా నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రారంభిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. పథకాలలో అర్హులందరినీ పారదర్శకంగా ఎంపిక చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న గ్రామసభలలో పాల్గొని విజయ వంతం చేయవలసిందిగా కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల కోసమే ఈ ప్రజా ప్రభుత్వం ఉందని, అసత్యాలకు, అపార్థాలకు, అపోహలకు తావునివ్వకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంపై కొందరు పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నారని. ఇలాంటివారు వేరే విషయాల్లో రాజకీయం చేసుకోవాలి కానీ ఏళ్ల తరబడి సొంతింటి కోసం, రేషన్ కార్డుల కోసం, సంక్షేమ పథకాల కోసం ఎన్నో కలలు కంటున్నా పేదల ఆశలపై నీళ్లు చల్లొద్దని హితువు పలికారు. గ్రామసభ దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా పేదలకు అందుబాటులో ఉండాలని, వారికి సహాయ సహకారాలు అందించాలని నాయక్ భరోసా ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కూడా సైనికుల ఎక్కడికక్కడ దరఖాస్తుదారులకు సహాయపడాలని కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులందరికీ ఇల్లు ఇస్తుంది ఎవరు అధైర్య పడద్దని భరోసానిచ్చారు.




## ఎన్ టి పి సి రామగుండం ధన్వంతరి ఆసుపత్రికి బెస్ట్ హెల్త్ సర్వీస్ అవార్డు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎన్టీపీసీ ధన్వంతరి ఆసుపత్రికి బెస్ట్ హెల్త్ సర్వీస్ అవార్డును అందజేశారని ఎన్టిపిసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఐఆర్ లహరి బుద వారం తెలిపారు. జైపూర్( రాజస్థాన్) లో ఈ నెల 18 19 తేదీలలో జరిగిన 33వ ప్రొఫెషనల్ మెడికల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఎన్టిపిసి డాక్టర్స్ సమావేశం లో రామగుండం ఎన్టిపిసి ధన్వంతరి ఆసుపత్రి ని ఫస్ట్ రన్నర్ గా ఎంపిక చేసి, బెస్ట్ హెల్త్ సర్వీస్ అవార్డును ఎన్ టి పి సి హెచ్ ఆర్ డైరెక్టర్
అనిల్ కుమార్ జాడ్లి సీఎంఓ డాక్టర్ ఐ ఆర్ లహరి కి అందజేశారు. ఎన్టిపిసి సంస్థ పరిధిలోని పలు ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం ధన్వంతరి ఆసుపత్రి కి బెస్ట్ హెల్త్ సర్వీస్ అవార్డు ఇచ్చారని ఆమె అన్నారు.

## ఎన్టిపిసి రామగుండం సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఆయుర్వేద అవగాహన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సిఐఎస్ఎఫ్ జవాన్లకు సిబ్బందికి ఆయుర్వేదమ్ ప్రత్యేకతను మంచిర్యాల జిల్లా ఆయుర్వేద అధికారి డాక్టర్ పద్మజా వివరించారు. బుధవారం ఎన్ టి పి సి సిఐఎస్ఎఫ్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రామగుండం ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ ముఖేష్ కుమార్ పాల్గొన్నారు. ఆయుర్వేదం వైద్యం ఎన్నో విధాల మేలు చేస్తుందని అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఆయుర్వేదం పై ఉన్న అపోహ తొలగించుకోవాలని అన్నారు. ఈ కాలంలో ఆయుర్వేదం కూడా ప్రతి మనిషికి అవసరమవుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ తొ పాటు సిఐఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## భూ వివాదంలో తమ్ముడి వేధింపులు..

### కేసుల పేరుతో బెదిరిస్తున్నారని అన్న ఆవేదన



**హనుమకొండ/ భీమదేవరపల్లి/జనవరి 22(అక్షరం న్యూస్):**

తండ్రి నుండి సంక్రమించిన భూమి తమ్ముడు పట్టా చేసుకుని, అడిగితే పెద్దమనుషులతో కలిసి బెదిరిస్తున్నాడని అన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన బాధితుడు తొర్రి కొంరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. తండ్రి సాయిలుకు ముగ్గురు కొడుకులు ఉన్నారు. కాగా కొంరయ్య, గట్టయ్య ఇద్దరు అన్నదమ్ముల మధ్య భూ వివాదం నడుస్తుంది. తండ్రి సాయిలు 2006 లో చనిపోగా కొంత భూమి అన్న కొంరయ్య కు రావలసి ఉంది. అతన్ని కాదని తమ్ముడు గట్టయ్య 2023లో సదరు భూమిని పట్టా చేసుకున్నాడు. అడిగితే పెద్దమనుషులతో కలిసిన బెదిరింపులకు పాల్పడుతున్నాడని వాపోయాడు. గత డిసెంబర్ 13న తనను చంపేందుకు మోటారు స్టాటర్ డబ్బాకు కరెంటు షాక్ తగిలేలా పెట్టారని అన్నారు. తాను అదే రోజు ములుకనూరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పుడు తనకు తెలియకుండా తన భూమిలో పెద్దమనుషులతో కలిసి కొలతలు వేస్తుంటే అడిగితే కేసులు పెట్టి, వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. న్యాయం చేయాల్సిన వారే తనకు అన్యాయం చేస్తున్నారని మనోవేదనతో మంగళవారం రాత్రి పురుగుల మందు డబ్బాతో వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకుందామని వెళ్లినట్లు చెప్పాడు. గ్రామానికి చెందిన కొందరు నన్ను అడ్డుకుని నన్ను బతికించారని తెలిపాడు. భూ వివాదంలో పలు రకాలుగా బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తుల నుండి తనను రక్షించాలని వేడుకుంటున్నాడు. ఈ విషయంపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు కొమురయ్య తెలిపారు.

## మానసిక బాధను భరించలేక పోతున్నాం

### వృద్ధురాలు కలెక్టర్ కు వినతి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 22:**

మట్టిని తవ్వుతున్నారని అసత్య ఆరోపణలతో మా కుటుంబ సభ్యులనుజ ాఫరగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మానసికంగా వేదిస్తున్నారని బాధితురాలు మండల కేంద్రంలో బుధవార%శీ%తమ గోడును విలేకరులకు తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. బాధితురాలు గోసికొండ సూర్యకళ విలేకరులతో మాట్లాడుతూ నా భర్త జ్ఞాపకార్థం ఆయన స్వగ్రామమైన మండలంలోని జాఫరగూడెం గ్రామ సమీపంలోని సర్వే నెంబర్లు 1413, 1420, 1421లో గల 11.5 ఎకరలను 2019లో నా ఇద్దరు కుమార్తెలతో కలిసి కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు చేసిన డాక్యుమెంటు పత్రాలను చూపించారు. ఇందులోని 4.5 ఎకరాలను ఆక్రమంగా కబ్జా చేసేందుకు జాఫరగూడెం గ్రామానికి ఇద్దరు వ్యక్తులు ప్రయత్నించగా వారిద్దరిపై కోర్టు కేసు దాఖలు చేయగా జనగామ జిల్లా కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఇంజక్షన్ అర్డర్ జారీ చేయడంతో ఆ విషయం సబ్ జడ్జి పరిధిలో ఉంది. మిగిలిన 7 ఎకరాలలోని 3 ఎకరాలలో వరి పంట సాగు చేశామని, ఒక ఎకరంలో పండ్ల మొక్కలు పెంచుతున్నామని వివరించారు,మిగతా 3 ఎకరాలు వ్యవసాయనికి అనుకూలంగా లేకపోవడం వల్ల ఎక్స్కవేటర్ సహాయంతో భూమిని చదును చేస్తుంటే పనులకు ఆటంకం కలిగిస్తున్న ఆ ఇద్దరు వ్యక్తులు కొందరు వ్యక్తులను తీసుకొచ్చి మట్టి తవ్వుతున్నారని బెదిరిస్తు, బ్లాక్ మెయిల్ కు పాల్పడుతూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆమె అందోళన వ్యక్తం చేశారు



## ప్రశాంతగా గ్రామ సభలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 22:**

మండలంలోని శ్రీమన్నారాయణ పురం, కోడూరు, జాఫర్ గూడెం, ఇబ్రహీంపురం, కోమాళ్ళ అయ్యవారిగూడెం,పలు గ్రామాలలో జరిగిన గ్రామ సభలు బుధవారం ప్రశాంతం జరిగాయి. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మేకల వరలక్ష్మి, ఎంపిడివో శ్రీనివాసులు, మంజుల, త్రివేణి, లింగంపల్లి నర్సింహులు, సందీప్, కోటి,ఆర్ ఐ శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు.. అందిస్తాము





**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు , కొత్త రేషన్ కార్డుల ను అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తామని రామగుండం తాసిల్దార్ కుమార స్వామి అన్నారు.బుధవారం ఎన్ టి పి సి లో 23 వ డివిజన్లో జరిగిన డివిజన్ సభ లో పాల్గొన్న మాట్లాడారు, లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాలన్నీ అందేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు అదేవిధంగా ఐదవ డివిజన్ 24వ డివిజన్ పరిధిలో జరిగిన డివిజన్ సభలలో మున్సిపల్ అధికారులు కార్పొరేటర్లు పాల్గొన్నారు. చిలుక లయ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్ కూడా గ్రామసభ నిర్వహించారు. కాలనీలోని అనేకమంది మహిళలు పెద్ద ఎత్తున గుమిగుడి తమ దరఖాస్తుల సమర్పించుకున్నారు. కొందరు తమ పేరు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అసిఫ్ పాషా కార్పొరేటర్ కొలీపాక సుజాత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లిమల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతో

# అప్రమత్తంగా ఉండాలి

### లిసైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం.: పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పద్ధతులను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతోపాటు క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ అండ్ హెల్త్, గృహ పరికరాలు వంటి వాటిపైన పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో లాభాలు గడించవచ్చు అని నమ్మించి ప్రజల నుంచి డబ్బులను దోచేస్తున్నారన్నారు. ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీమ్లను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత డబ్బుతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పిస్తారన్నారు. సభ్యత్వం పొందిన వారితో మరికొంతమందిని చేర్పిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ప్రజలను ప్రలోభపెడుతూ కోట్లలో డబ్బులు కొల్లగొట్టడం ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని, ఇలాంటి స్కీమ్ ల పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రించాలంటే వాట్సప్ యాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింకులను, అప్లికేషన్స్ ను ఎవరు కూడా ఓపెన్ చేయడం కానీ, ఇన్స్టాల్ చేయడం కానీ చేయవద్దన్నారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమీప పోలీస్టేషన్ లలో కానీ పిర్యాదు చేయాలన్నారు. లేదా కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్టేషన్లోనైనా బాధితులు ఫిర్యాదు చేయవచ్చన్నారు.



## సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 22:**

సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుండి 28 వరకు జరిగే సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను బుధవారం సిపిఎం నాయకులు ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కడారి ఐలయ్య, మైలారం వెంకటేశ్వర్లు, శాగ యాదగిరి, పొదల లవకుమార్, అంజనేయులు, కుమ్మరికుంట్ల దాసు, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్నోవా సైన్స్ ఫెయిర్ ప్రారంభం..

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి -రామగుండం ఎస్సై సంధ్యారాణి










**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నవోదయ హై స్కూల్లో బుధవారం టెక్నోవ 2025 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం జరిగింది. హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ,రామగుండం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంధ్యారాణి , విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ,నోయల్ జోసెఫ్ ,ప్రవీణ్ కుమార్ హాజరై టెక్నోవ 2025 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో నవోదయ పాఠశాల విద్యార్థులు దాదాపుగా 350 ప్రాజెక్టులకు పైగా స్టాల్స్ లో ప్రదర్శించి తమలోని నైపుణ్యాలను ప్రదర్శించారు. అందులో సైన్సు మ్యా థ్స్ మిగతా అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టులో ముఖ్యంగా ఎన్టిపిసి ప్రాజెక్టు , వాటర్ ఫౌంటెన్ , బ్లడ్ టెస్టింగ్ క్యాంప్ ,రాకెట్ లాంచింగ్ క్యాంప్ ,సోలార్ ప్లాంటోరియం,సోలార్ కూలర్ ఇలా అనేక ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామగుండం సబ్ ఇన్స్పెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ కార్యక్రమాలు బాల బాలికల్లో ఎంతో నైపుణ్యాన్ని వెలికి తీస్తాయని అన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. చిన్ననాటి నుండే విద్యార్థుల్లో ఆసక్తి నింపినట్లైతే భవిష్యత్తులో విద్యార్థులు మంచి ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ,చదువు ఒకటే వారికి పరిపూర్ణత ఇవ్వదని చదువుతోపాటుగా వారికి ఆసక్తి గల నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే వారి బయట సమాజంలో గొప్ప వ్యక్తులుగా ప్రముఖ వ్యక్తులుగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని, తమ తల్లిదండ్రులు విద్యార్థులను ఈ విషయంలో ప్రోత్సహించాలని సూచించారు. ఇంకా ఈ ప్రదర్శనలను సెయింట్ జోసెఫ్ , విశ్వ భారతి విద్యాసంస్థల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సందర్శించారు .ఇందులో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులకు కే సతీష్ కుమార్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్ బహుమతులు అందజేశారు.



## విద్యుత్తు రెగ్యులర్ ఉద్యోగులుగా కన్వర్షన్ కై

### ఆర్టిజన్ల రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి!



**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బుధవారం టీఎస్ జెన్కో బి పవర్ స్టేషన్ మరియు సెంట్రల్ ఆఫీస్ లలో ఆర్టిజన్లుగా పనిచేస్తున్న వారిని విద్యుత్తు రెగ్యులర్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలని డిమాండ్తో ఈనెల 20 నుండి 24 వరకు ఐదు రోజులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగు రిలే నిరాహార దీక్షలో ఆర్టిజన్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి నాయకులు ఏ చంద్రమౌళి టీ నాగరాజు, బి ప్రసాద్, పి నరసయ్య, కే నాగరాజు, చిప్పకుర్తి స్వప్న, అబ్దుల్ రషీద్, జి రవికుమార్, జీ ఈష్ కుమార్, భాగ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఎన్ టి పి సి టౌన్షిప్‌లో సామూహిక

## శ్రీఅనఘాష్టమి వ్రతం



**జ్యోతినగర్, ఎన్ టి పి సి జనవరి22 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రీదత్తాత్రేయ అవతార మూర్తి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో ఎన్ టి పి సి టౌన్ షిప్ వైకుంఠపురం హరి హర దేవాలయం ప్రాంగణం లోని శ్రీ దుర్గా మాత ఆలయం లో సామూహిక శ్రీఅనఘాష్టమి వ్రతం బుధవారం ఉదయం జరిగింది. ఎంతో భక్తి శ్రద్దలతో కరీంనగర్ నుండి ప్రత్యేకంగ వచ్చిన వేణుగోపాల శర్మ, దుర్గా మాత ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ రాజానరేంద్ర శర్మ వ్రతం నిర్వహించారు. మహిమాన్వితమైన, శక్తివంతమైన అనంత ఫలాన్ని ఇచ్చే ఈవ్రతాన్ని ఆచరించి తాము కోరుకున్న కోరికల్ని సిద్ధింపచేసే ఏకైక శ్రీ అనఘా లక్ష్మీ వ్రతం అని పండితులు శ్రీ వేణుగోపాల శర్మ గారు అర్చకులు శ్రీమాన్ రాజనరేంద్ర శర్మ గారు అన్నారు. కోలాని కవిత దేవి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ఇల్లందు క్లబ్లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో వైభవంగా బొమ్మల కొలువు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ జనవరి 22**

ఆర్.జి.1 ఏరియా లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో బుధవారం ఇల్లందు క్లబ్ నందు ఆర్.జి.1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ అద్యక్షతన బొమ్మల కొలువు"లి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శ్రీమతి శారద బలరాం, మరియు డైరెక్టర్ (ఇ.అండ్.యం)ఆపరేషన్స్ డి .సత్యానారాయణ రావు మరియు వారి.సతీమణి శ్రీమతి హరిణి, సత్యనారాయణ రావు, డైరెక్టర్ పి. పి సతీమణి సునీత వెంకటేశ్వర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయను కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శ్రీమతి శారద బలరాం గారు, డైరెక్టర్స్ సతీమణి శ్రీమతి హరిణి, సత్యనారాయణ రావు, డైరెక్టర్ పి. పి సతీమణి సునీత వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి ఎడ్ల బండి మీదా రావడం జరిగినది. ఈరోజు సందర్భంగా ముఖ్య అతిధి శ్రీమతి శారద బలరాం మాట్లాడుతూ బొమ్మల కొలువులో మన సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయని ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుటిరం, మంచే, సంక్రాతి సంబురాలలో ఏర్పాటు చేసే పర్ణశాల, చుట్టు ప్రక్కల పల్లెటూరి వాతావరణం, సమ్మక్క సారక్క సంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలు అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాల పురాతన పనిముట్లు, ప్రత్యేక ఆకర్షణ అర్ధనారీశ్వరుడు వివిధ అలంక్రుత "బొమ్మల కొలువు" నిర్వహించటం వలన అందరికీ శుభం జరుగుతుందని తెలిపారు.మొదట గణపతి పూజ చేసి ప్రారంభించడం పాలు పొంగించి వేడుకలు నిర్వహించడం





జరిగినది. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళ హారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు .ప్రతి ఏటా నిర్వహించే "బొమ్మల కొలువు" ఎంతో రమ్యంగా ఉంటుందని , ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయని అన్నారు.
ఈ సందర్బంగా లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమ ములో అర్జీ.1,2 జియం లలిత్ కుమార్, వెంకటయ్య, మరియు కార్పొరేట్ సేఫ్టీ జియం సతీమణి చింతల లక్ష్మి శ్రీనివాస్ అర్జీ 1,2,3 జియంలు వారి సతీమణులు వనజ, అలివేణి,గీతా, విజయం లక్ష్మి, లలిత, వాణి, లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, తార, విజయ, శ్రీవాణి, హేమా, కళ్యాణి లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**జఫర్ గడ్,జనవరి22, అక్షరంన్యూస్ :**

జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని కునూర్ గ్రామంలో జిల్లా పశుగణా భివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ పశు వైద్య శిబిరంను డా.కాకుమాను శ్రీనాథ్,ఉప్పుగల్ పశు వైద్యాధికారి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..లింగ నిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ శిబిరంకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరంలో 66 పశువులు రాగా 22ఎదుకు రాని 26 దూడలకు నట్టల నివారణ మందులు 5గెదేలకు కృత్రిమ గర్భధారణ 11 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు.ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు, గోపాల మిత్రులు గుజ్జరి రాజు, చిలువేరు నగేష్,కత్తుల లచ్చయ్య,మొహమ్మద్ అయస్,జక్కుల రాజేష్, లునావత్ జగ్గుమల్, నమోజు రమణాచారి,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## అరులైన ప్రతి లబ్ధిదారుని గడపకు ప్రభుత్వ పథకం అందేలా చూడాలి.

### -అధైర్య పడకండి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం... శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 21.**

అర్హులైన ప్రతి లబ్ధిదారుని గడపకు ప్రభుత్వ పథకం అందేలా చూడాలని, ఏ కార్యకర్త అధైర్య పడవద్దని అండగా ఉంటామని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని గూడూరు మండల కేంద్రంలో వెంగంపేట గ్రామంలో నూతన గ్రామపంచాయతి భవనానికి శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్, మండల ముఖ్య నాయకులు, యూత్ అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్

### పేదలందరికీ కాంగ్రెస్ సర్కార్లో న్యాయం జరుగుతుంది.

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్**



పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో మరియు పెద్దపల్లి పట్టణంలోని 10, 22, 34 వార్డుల్లో బుధవారం సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక సభల్లో ముఖ్య అతిథిగా గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలో నెంబర్ వన్ గా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన జనవరి 26 నుండి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 80 శాతం మంది ప్రజలకు కల్పిస్తున్నామని అన్నారు. బీ.ఆర్.ఎస్ పది సంవత్సరాల పాలనలో ఎవరికి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రేషన్ కార్డులు రాక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్ళీ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి స్థలం ఉంటే రూ. 5 లక్షలు ఇందిరమ్మ ఇండ్ల కోసం మంజూరు చేస్తామని అన్నారు. నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని, నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలందరూ ఉపాధి హామీలో సంవత్సరానికి 20 రోజుల పని దినాలు చేసి ఉంటే వారికి ప్రభుత్వం ఆరు నెలకు రూ. 6000 చొప్పున ఏడాదికి రూ. 12000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పు భారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద ఎలాంటి పన్ను వేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో, రైతు భరోసా లాంటి పథకాలను అమలు పరుస్తూ ఉంటే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని వాళ్ల హాయంలో ఎంత మంది ప్రజలకు లబ్ధి చేకూర్చారని, ఎంత మంది ప్రజలకు రేషన్ కార్డులు అందించారని విమర్శించారు. పలు రకాలుగా పెద్దపల్లి ని దోచుకున్న కొంతమంది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విమర్శలు చేస్తుంటే నవ్వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి విండో ఛైర్మన్ నర్సింహ రెడ్డి, కౌన్సిలరులు నూగిల్ల మల్లయ్య, ఉప్పు స్వరూప రాజు, నూర్జహాన్, భూతగడ్డ సంపత్, మాధవి,అమరేష్, శ్రీమాన్, సతీష్, మహేందర్, రవి, రాజు, శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు పాల్గొన్నారు.

# జీ షేర్లు ధమాల్.. ?2,000 కోట్ల అవకతవకల ఆరోపణలు!



ముంబయి: జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. సోనీ పిక్చర్స్‌లో విలీనం కోసం మళ్లీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడటంతో నిన్న జీ షేరు 8.03 శాతం పుంజుకున్న విషయం తెలిసిందే. అయితే, కంపెనీ ఖాతాల్లో దాదాపు రూ.2,000 కోట్ల విలువ చేసే అవకతవకలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఇటీవల గుర్తించినట్లు బుధవారం బ్లూమ్‌బర్గ్ ఓ కథనం ప్రచురించింది. ఈ నేపథ్యంలో షేరు విలువ 14 శాతం నష్టపోయి రూ.1 65.65 వద్ద ముగిసింది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2,000 కోట్లు అక్రమంగా తరలించినట్లు సెబీ గుర్తించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అయితే, కంపెనీ అధికారుల నుంచి సమాచారం అందిన తర్వాత ఈ మొత్తంలో మార్పు ఉండే అవకాశం ఉందని సమాచా రం. అందుకోసం జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబీ వివరణ కోరినట్లు తెలుస్తోంది.

దీనిపై ఇప్పటి వరకు జీ, సెబీ అధికారికంగా స్పందించలేదు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో కుదిరిన విలీన ఒప్పందాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (ఇంతకుముందు సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా) రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, దీన్ని తిరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వచ్చిన వార్తలను మంగళవారం జీ తోసిపుచ్చింది. సుభాష్ చంద్ర, గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబీ గతకొంతకాలంగా దర్యాప్తు జరుపుతోంది.

# మన ఆర్థిక భవిష్యత్తు భేష్

దిల్లీ: మన ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు మెరుగ్గా కనిపిస్తోందని.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 7% నమోదు చేయొచ్చని ఆర్థిక శాఖ తాజా నివేదికలో పేర్కొంది. అయితే అంతర్జాతీయ అనిశ్చితులపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.3% వృద్ధి రేటు నమోదవుతుందన్న అంచనాలున్నాయి. అదే జరిగితే వరుసగా మూడేళ్లు 7% పైన వృద్ధి నమోదైనట్లు అవుతుంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో అంచనాల కంటే మెరుగ్గా వృద్ధి నమోదైందని..చాలా అంతర్జాతీయ ఏజెన్సీలు కూడా మనదేశ వృద్ధి అంచనాలను సవరించాయని ఆర్థిక శాఖ తన నెలవారీ ఆర్థిక సమీక్షలో పేర్కొంది. ప్రస్తుత భౌగోళిక-రాజకీయ అనిశ్చితుల్లోనూ భారత్ తన స్థిర వృద్ధిని కొనసాగించగలదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నట్లు తెలిపింది. మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించిన చర్యలు భారత వృద్ధి ప్రయాణానికి మరింత మద్దతు పలకగలవని అంచనా వేసింది. 'రబీ దిగుబడి రాణిస్తుంది. తయారీ లాభదాయకత కొనసాగగలదు. సేవల రంగం ఎలాగూ బలంగానే ఉంది. ఇవన్నీ 2024-25 వృద్ధికి ఊతమిస్తాయ'ని తెలిపింది. అయినప్పటికీ అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లలో ఊగిసలాటలు, ప్రపంచ అనిశ్చిత పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని హెచ్చరించింది.



# చాట్‌జీపీటీ తరహాలో భారత్‌లో 'హనుమాన్' ఏఐ మోడల్!




కృత్రిమ మేధ రంగంలో కీలక పాత్ర పోషించాలనే భారత కలలు సాకారమయ్యే దిశగా ముందడుగు పడింది. ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్, పలు ఐఐటీల సమన్వయంతో ఏర్పాటైన భారత్‌జీపీటీ వచ్చే నెల చాట్‌జీపీటీ తరహా సేవలను ప్రారంభించేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన 'లార్జ్ లాంగ్వేజ్ మోడల్'ను మంగళవారం ముంబయిలో జరిగిన టెక్నాలజీ కాన్ఫరెన్స్‌లో ప్రదర్శించింది. దీని పనితీరును తెలియజేసే వీడియోను భారత్‌జీపీటీ ప్రేక్షకుల ముందు ఉంచింది. వీరు రూపొందించిన ఏఐ బాట్‌తో ఓ వ్యక్తి తమిళంలో మాట్లాడి సమాధానం రాబట్టారు. ఓ బ్యాంకర్ హిందీలో చాట్ చేశారు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కంప్యూటర్ కోడ్‌ను రాసేందుకు ఉపయోగించారు. ఈ మోడల్‌కు 'హనుమాన్'గా నామకరణం చేసినట్లు సమాచారం. మొత్తం 11 స్థానిక భాషల్లో ఇది పనిచేస్తుందని తెలుస్తోంది. ఆరోగ్య సంరక్షణ, గవర్నెన్స్, ఆర్థిక సేవలు, విద్యా రంగాల్లో ఇది సేవలు అందించనుంది. ఐఐటీలతో పాటు రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, భారత ప్రభుత్వ సహకారంతో దీన్ని రూపొందించారు. హనుమాన్ 'స్పీచ్-టు-టెక్స్ట్' వంటి సేవలను అందిస్తుందని ఐఐటీ బాంబే కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి గణేశ్ రామకృష్ణన్ వెల్లడించారు. దీన్ని ఆధారం చేసుకొని ప్రత్యేక అవసరాలకు కావాల్సిన మోడళ్లను రిలయన్స్ జియో అభివృద్ధి చేస్తుందని చెప్పారు. ఇప్పటికే తమ సబ్‌స్క్రైబర్లకు ఏఐ సేవలను అందించేందుకు 'జియో బ్రెయిన్' పేరిట రిలయన్స్ ఓ మోడల్‌ను తయారు చేస్తోంది. మరోవైపు భారత యూజర్ల అవసరాలకు అనుగుణంగా సర్వం, కృత్రిమ్ వంటి అంకుర సంస్థలు సైతం ఏఐ మోడళ్లను అభివృద్ధి చేస్తున్నాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం


## పక్క తడిపే అలవాటును మాన్పించడం ఎలా?

మా అమ్మాయి వయసు 8 సంవత్సరాలు. ఆరోగ్య సమస్యలు ఏమీ లేవు. చాలా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ తనకు రాత్రి పూట పక్క తడిపే అలవాటు ఉంది. వయసు పెరుగుతోన్నా తనకు ఈ అలవాటు పోవడం లేదు. నిద్రపోయే ముందు నీళ్లు తాగకుండా ఉండడం, బెడ్ మీదకు వెళ్లే ముందు మూత్ర విసర్జన చేయించడం చేసినా పక్క తడపడం మానడం లేదు. దయచేసి మా అమ్మాయి ఈ సమస్య నుంచి బయటపడేందుకు సలహా ఇవ్వగలరు. - ఓ సోదరి.జ. మీరు చెప్పే ఈ సమస్యను మెడికల్ టెర్మినాలజీలో అంటారు. దీనినే పక్క తడపడం అంటుంటాం. ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి పుట్టినప్పటి నుంచి కంట్రోల్ లేకపోవడం వల్ల చాలామంది పిల్లలు పక్క తడుపుతుంటారు. ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు. ఇక రెండో దశలో కొంతకాలం పాటు పక్క తడిపే అలవాటు పోయి తిరిగి ఒకటి, రెండు సంవత్సరాల తర్వాత వస్తుంటుంది. నరాలు, వెన్నెముక, మూత్రాశయంలో సమస్య ఉండడం వల్ల కూడా ఇలా జరుగుతుంటుంది. అలాంటప్పుడు సమస్యను బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. మీ పాపకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవంటున్నారు. కాబట్టి, అది మొదటి దశ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది ఒకరకమైన బద్ధకం వల్ల వస్తుంటుంది. ఈ అలవాటును మాన్పించడానికి మీరు కొన్ని చిట్కాలు పాటిస్తున్నారని చెప్పారు. వీటినే బ్లాడర్ అలార్మింగ్ ఎక్సర్‌సైజెస్ అంటుంటారు. అయితే వీటిని క్రమం తప్పకుండా 60 రోజుల పాటు చేయించాలి. ఇందుకోసం మూడు రకాల చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.



## ఆరోగ్యప్రాప్తిరస్తు... అంటున్న ఏఐ

మిగతా కంప్యూటర్ సాంకేతికత అంతా ఒక ఎత్తయితే... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఒకెత్తు! ఈ అద్భుత సాంకేతికతని వాడుకోవడంలో సహజంగానే ఐటీ, ఉత్పత్తి రంగం వంటివి ముందున్నాయికానీ- ఈ ఏడాది ఆరోగ్యరంగం అందులో ఎన్నెన్నో కొత్తపుంతలు తొక్కింది. ప్రభుత్వాలూ, పెద్ద ఆసుపత్రులతోపాటూ స్టార్టప్‌లూ ఈ విషయంలో 2023లో అద్భుతమైన ముందడుగు సాధించాయి. ఎలాగంటే...మీరు కంటిపరీక్ష కోసం ఆసుపత్రికి వెళ్లారనుకుందాం. పరీక్షకి ముందు చుక్కల మందొకటి వేసి పావుగంటో అరగంటో కళ్ళు మూసుకుని కూర్చోమంటారు. కానీ ఈ మధ్య కొన్ని ఆసుపత్రుల్లో ఈ చుక్కల మందువగైరాలేవీ లేకుండానే పరీక్ష చేయగలుగుతున్నారు. మెషిన్‌తో ఫొటోతీసి కంప్యూటర్‌కి ఇస్తే... అదే పరీక్ష చేసి చెబుతోంది! అలా- వైద్యసిబ్బందికీ ఇటు రోగులకూ శ్రమ తగ్గించడంతోపాటు ఎంతో విలువైన సమయాన్ని ఆదాచేస్తోంది. 'ఏఐ'తోనే ఇది సాధ్యమైందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు కానీ... దాని శక్తికి ఇది చాలా చిన్నపని, చిటికెలో చేసేపని. నేత్రవైద్యులు దాన్ని అంతకన్నా క్లిష్టమైన పరీక్షలకి వాడటం మొదలుపెట్టారు ఈ ఏడాది. మధుమేహంతో వచ్చే అంధత్వాన్ని (డయాబెటిస్ రెటినోపతి- డీఆర్) ఇదివరకటికంటే వేగంగా అత్యంత కచ్చితంగా పసిగడుతోంది ఏఐ. మామూలుగా చూపుపోయేదాకా ఈ సమస్య బయటపడ దంటారు కానీ- ఏఐతో కొన్నేళ్ళముందే దీన్ని పసగట్టడం ఈ ఏడాదిసాధ్యం చేశారు వైద్యులు. అంతేకాదు, క్వాంటిటేటివ్ అనాలిసిస్ ఆఫ్ రెటినల్ వెసెల్ టోపాలజీ అండ్ సైజ్(క్వార్జ్) అన్న సాంకేతికత ఈ ఏడాది అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా రక్తపరీక్షా, బీపీ చెక్ చేయకుండానే- కేవలం కంటినరాల తీరుతెన్నులతోనే- రాబోయే హృద్రోగ సమస్యల్ని పసిగట్టొచ్చు! ఈ అద్భుత సాంకేతికతని సామాన్యులకీ చేరువచేయాలనుకుంది 'నీతి ఆయోగ్' సంస్థ. ఇందుకోసం- 'ఫోరస్ హెల్త్‌కేర్' అన్న స్టార్టప్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. సాధారణంగా న్యుమోనియాలో వ్యాధిని నిర్ధారించి మందుల వాడకం మొదలుపెట్టాక- వాటితో సమస్య ఎంతమేరకు తగ్గుతోందన్నది పరీక్షిస్తుండాలి. బాధితుల ఛాతీ ఎక్స్‌రేని చూస్తే సాధారణంగా 50 దాకా చిన్న గాయాలు లేదా బుడిపెల(లీజన్స్)వంటివి కనిపిస్తాయట! వాటి సంఖ్య తగ్గిందోలేదో అన్నది నిర్ధరించడం ఇప్పటిదాకా చాలా కష్టతరమైన, ఎక్కువ సమయం తీసుకునే పని! కానీ ఇప్పుడు - ఆ ఎక్స్‌రేని కంప్యూటర్‌లో పెడితే చాలు... క్షణాల్లో రంగురంగుల గీతలతో వ్యాధి తీవ్రతని చెప్పేసే టెక్నాలజీ వచ్చేసింది. ఒక్క న్యుమోనియానే కాదు క్షయవ్యాధిలోనూ ఇది ఎంతో ఉపయోగ పడుతోంది. ఈ సాంకేతికతను కూడా పల్లె సీమల్లోని ఆసుపత్రులకీ చేరువచేయడానికి 'వాద్వానీ.ఏఐ' సంస్థ సహకారాన్ని తీసుకుంటోంది నీతి ఆయోగ్ సంస్థ. టాటావాళ్ళకి కోల్‌కతాలోనూ, ముంబయిలోనూ అతిపెద్ద క్యాన్సర్ ఆసుపత్రులున్న విషయం తెలిసిందే కదా! కొన్ని దశాబ్దాలపాటు ఆ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్న రోగుల వివరాలు- వారి ఎక్స్‌రేలూ స్కాన్‌లన్నీ వైద్యుల దగ్గర ఉన్నాయట! వాటన్నింటినీ డిజిటలైజ్ చేసి- విశ్లేషించేలా కాంప్రహెన్సివ్ ఆర్కైవ్ ఆఫ్ ఇమేజస్(చావి) అన్న ఏఐ సమాచార ఖజానాని రూపొందించింది టాటా సంస్థ. ఐఐటీ- కాన్పూర్‌తో కలిసి ఈ అరుదైన ఘనతని సాధించగలిగింది. ఒకప్పుడు ముంబయిలోని టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో ఊపిరితిత్తుల క్యాన్సర్‌ని నిర్ధరించి అసలు చికిత్స మొదలుపెట్టడానికి నాలుగైదువారాలు పట్టేదట. ఇప్పుడు ఏఐ సాయంతో నాలుగైదు రోజుల్లోనే ఆ పని చేసేస్తోంది. అంతేకాదు, చికిత్సా విధానాన్నీ, భవిష్యత్తులో ఎంతకాలం తర్వాత వ్యాధి మళ్ళీ తిరగబెట్టే అవకాశముందో కూడా ఇప్పుడు ఏఐతోనే చెప్పగలుగుతున్నారట! అపోలో ఆసుపత్రుల సంస్థ ఈ ఏడాది ప్రారంభంలోనే మైక్రోసాఫ్ట్ సంస్థతో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ రిస్క్ స్కోర్(ఏఐసీవీడీ) విధానాన్ని ఆవిష్కరించింది. దీనితో రాబోయే పదేళ్ళలో మనకి హృద్రోగ సమస్య వస్తుందా రాదా అని తేల్చేయొచ్చట మరి! మెటావర్స్ సాంకేతికతతో రోగి తన గుండె ఆరోగ్యాన్ని తానే నేరుగా చూసేలా 'డీప్ ఎక్స్' అని మరో టెక్నాలజీనీ తీసుకొచ్చింది. ఓవైపు చాట్‌జీపీటీ, మరోవైపు డీప్‌ఫేక్... వీటితో 2023లో సరికొత్త ఆందోళనలకి తెరతీసింది ఏఐ. కానీ ముళ్ళ నడుమ విచ్చుకున్న పువ్వులా- ఆరోగ్యరంగంలో ఇలాంటి అపూర్వ సేవలకీ కారణమవ్వడం కొత్త నమ్మకాన్ని ఇస్తోంది! ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగ విలువ ఈ ఏడాది 12 వేల కోట్ల రూపాయలు. ఏడాదికి 37 శాతం వృద్ధితో రెండేళ్ళలో ఆ సంఖ్య పదిరెట్లు (సుమారు లక్షన్నర కోట్లు) పెరుగుతుందని అంచనా!



## ఈ ఫ్యాషన్లదే హవా

కుర్రకారు కోరుకునేదే కొత్తదనం. అందుకే ఆ ముచ్చట తీర్చేస్తూ అటు అమ్మాయిల్నీ ఇటు అబ్బాయిల్నీ ఆకట్టుకోవడానికి ఈ ఏడాది బోలెడన్ని ఫ్యాషన్లు రంగంలోకి దిగాయి. వాటిల్లో కొన్ని...అదిరే అలియా కట్: సెలబ్రిటీల ఫ్యాషన్లను చూసి కొంతమంది 'భలే ఉన్నాయే' అనుకుంటే... మరికొందరు మాత్రం వాటిని ఫాలో అవ్వాలనుకుంటారు. అలా కోరుకునే వారికోసం వచ్చిందే ఈ అలియా కట్ డ్రెస్ కూడా. బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్ వేసుకున్న 'వి నెక్' డ్రెస్సుకు వచ్చిన ఆదరణను చూసి ఫ్యాషన్ డిజైనర్లు- ఆ పేరుతోనే ఒక డ్రెస్సును తెచ్చేశారు. వెరైటీ కుర్తీలే కాదు, ప్యాంటూ చున్నీల సెట్లూ కలిపి రకరకాల డిజైన్లతో వచ్చిన అలియా కట్... ఈ ఏడాది అమ్మాయిల ఫ్యాషన్లలో చేరిపోయిందంతే! పలాజో పైకెళ్లింది: కాళ్లకు పట్టేసినట్టుండే లెగ్గింగులతో విసిగిపోయిన యువత... అప్పుడప్పుడైనా వాటికి కామా పెట్టేసి కొత్త రకం ప్యాంట్లను ప్రయత్నించాలనుకుంటుంది. అలాంటి వారిని మెప్పించడానికే కొంత కాలం కిందట పలాజో ప్యాంట్లు వచ్చాయి. వదులుగా ఉండే ఈ ప్యాంట్లు- సౌకర్యంలో సూపర్ కానీ ఇంకొంచెం ఫ్యాషన్ లుక్కుతో వస్తే అదిరిపోవూ. సరిగ్గా ఆ ఆలోచనతోనే యాంకిల్ లెంత్ పలాజోలుగా మారాయి. కాస్త పాదాలపైకి ఉండే ఈ పలాజోలు అన్ని రకాల కుర్తాలకూ సరిపోయేలా వచ్చాయి. కాటన్, సిల్క్, డెనిమ్... ఇలా ప్రతి క్లాత్‌లోనూ కనిపిస్తూ ఈ ఏడాది తెగ హంగామా చేశాయి!మెరుపుల కుర్తీ: 'చమ్కీల అంగీలేసి ఓ వదినే చాకు లెక్కుండేటోడే ఓ వదినే' అంటూ ఈ ఏడాది బాగా వైరల్ అయిన పాట- ఫ్యాషన్ డిజైనర్లనీ ఆలోచనలో పడేసిందేమో... అబ్బాయిల కోసం అద్దాలూ, చమ్కీలతో మెరుపుల కుర్తీల్ని తీసుకొచ్చారు. ఈ ఏడు వచ్చిన ఈ సంప్రదాయ డ్రెస్సులు- పండుగలూ, వేడుకల్లో ప్రత్యేకంగా కనిపిస్తూ అబ్బాయిలకు ఒక కొత్త లుక్కును కట్టబెట్టేశాయి! స్టైలిష్ కఫ్తాన్: డ్రెస్సు ఫంకీగా ఉంటూనే సౌకర్యంగా ఉండాలనుకునేవారి మనసును దోచుకున్న కఫ్తాన్ ఫ్యాషన్... ఈ ఏడాది అదుర్స్ అనిపించుకుంది. పై నుంచి కింద వరకూ వదులు చేతులతో ఉండే ఈ డ్రెస్సు ఈనాటిదేం కాదు. వివిధ ప్రాంతాల్లో వందల ఏళ్ల నుంచీ దీన్ని వాడుతున్నారు. ఒకప్పుడు రాజవంశీయుల డ్రెస్సుగా ఉండే కఫ్తాన్ తర్వాతర్వాత సాధారణ ఫ్యాషన్‌గా మారిపోయింది. డ్రెస్సు మీద కోట్‌లా కాకుండా ఇప్పుడు కఫ్తాన్ అచ్చంగా కుర్తాలా వచ్చేసింది.

## వట్టినాగులపల్లి ప్రజలకు అండగా ఉంటా

**- మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ :

వట్టినాగులపల్లి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు చొరవ చూపుతానని మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ అన్నారు. బుధవారం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన చాకలి అర్జున్ కు యాక్సిడెంట్ లో గాయాలు కావడంతో మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ రూ.11 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా స్వరూప నాగేష్ యాదవ్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటామని తెలిపారు.

## కోకాపేట్‌లో అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తా

**- కౌన్సిలర్ జీ.శివారెడ్డి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ :

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ లో ప్రజాపాలన వార్డు సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి దరఖాస్తులు తీసుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ జీ.శివారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, ఆర్డీవో వెంకటరెడ్డి, కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి. అధికారులు పాల్గొన్నారు.

## ఏడవ వార్డులో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

**- పద్మావతి పాపయ్య యాదవ్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని శివాజీ యూత్ బిల్డింగ్ లో వార్డుసభ నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తు దారుల జాబితాని చదివి వినిపించారు. ఈ వార్డు సభలో ఏడవ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ జాబితాలో లేని వారి నుండి నూతన రేషన్ కార్డు కొరకు, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం, నూతన పెన్షన్ కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, రాజు యాదవ్, నదీమ్, వార్డు అధికారి శంకరయ్య, బిల్ కలెక్టర్ ఇమ్రాన్, వార్డు ప్రజలు, లబ్ధిదారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ లను ప్రజలు సద్వినియోగించుకోవాలి

**- కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ : సీఎంరిలీఫ్ ఫండ్‌లు పేదలకు వరమని కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ దాడి రవి కుమార్ కు ఆరోగ్య సమస్యల వలన ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. వారికి చికిత్స నిమ్మిత్తం మాల్యాద్రి నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ కింద వారికి రూ.60 వేల ఆర్థిక సాయం రావటానికి కృషి చేశారు. ఈ సందర్భంగా వారికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ లు అందించేందుకు చొరవ చూపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాల్యాద్రి నాయుడు, గంగాధర్, హరి పాల్గొన్నారు.

## భార్యతోగొడవపడిఇంటి నుంచివెళ్లిన భర్త



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 22/అక్షరంన్యూస్: భార్యతో గొడవపడి భర్త ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోచోటుచేసుకుందిఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన అల్లం రాములు శాంత దంపతులిద్దరూ కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు రాములు కాలుకునొప్పికావడంతో గత మూడునెలల నుం డి పనికి వెళ్లడం లేదు నొప్పి తగ్గినా పలికి వెళ్లకపోవడంతో భార్య పనికి వెళ్లాలని చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది ఈ నెల12న సాయంత్రం భార్య భర్తలు ఇద్దరు పని విషయమై మళ్ళీ గొడవపడ్డారు రాత్రి 10 గంటలకు రోజులాగే భార్యాభర్తలిద్దరూ తిని పడుకున్నారు భర్త రాములు తన ఫోన్ నుండి సిమ్ కార్డ్ తీసుకొని ఫోన్ ఇంట్లో నే పెట్టి ఇంటి నుండి వెళ్లిపోయాడు భార్య తెల్లారి లేచి చూసేసరికి ఇంట్లో భర్త కనిపిం చకపోవడంతో చుట్టుపక్కల బంధువుల దగ్గర వెతకగా ఆచూకీ లభించలేదు దీంతో బుధవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేసింది భార్య ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై తెలిపారు

## ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరిగినా ఉపేక్షించేదిలేదు

- **అర్హులైన ప్రతి పేద కుంటుంబాని ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు**
- **అర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చండి**
- **స్వీకరించిన దరఖాస్తులకు త్వరితగతిన సర్వే పూర్తి చేయాలి**
- **పొరపాట్లను సరిచేసి పూర్తి జీబితాను తక్షణమే ప్రకటించండి**

**ఆధికారులను ఆదేశించిన :ఎమ్మెల్యే కూనంనేని**



భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ జనవరి.22/అక్షరం న్యూస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకొని అర్హుల జాబితాలో పేర్లు నమోదికాని లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని అర్హులైన ప్రతి పేద కుంటుంబాని ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో రెండోరోజు నిర్వహించిన వార్డు, గ్రామసభల్లో అయన పాల్గొని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియని పర్యవేక్షించారు. ఈ సందర్బంగా కూనంనేని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాపాల గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులపై సర్వే నిర్వహించిన అధికారులు అర్హుల జాబితాను ప్రకటించారని, పూర్తిస్థాయిలో జాబితాలో అర్హులను చేర్చకపోవడంతో ఆందోళనకు గురిఅవుతున్నారన్నారు. గ్రామసభల్లో కొత్తగా స్వీకరించిన దరఖాస్తులకు తక్షణమే సర్వే చేపట్టి పూర్తి స్థాయిలో జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని అధికారులకు సూచించారు. ప్రకటించిన అర్హుల జాబితాలో జగిరిన పొరపాట్లను సరిచేయాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరిగినా ఉపేక్షించేదిలేదని, వివాదాలు లేని జాబితాను సిద్ధంచేసి ప్రజల ముందుంచే భాధ్యత అధికారయంత్రంగంపై ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలతో క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

**- బీ.సాయిరెడ్డి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ :

ప్రతి ఏడాది క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని యూత్ చైర్మెన్ బీ.సాయిరెడ్డి అన్నారు. బుధవారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు నిరంతరం క్రీడలపై దృష్టి సారిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఖాయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడితే క్రీడాకారులు దాగి ఉన్న ప్రతిభ బయటపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బీ.రవికాంత్‌రెడ్డి, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, జే.సిద్దప్ప, సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తాం

**గ్రామ సభలో కౌన్సిలర్లు ఉషారాణి, లక్ష్మీ ప్రవళిక కిరణ్‌లు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ : పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరువ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఉషారాణి, లక్ష్మీ ప్రవళిక కిరణ్‌లు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ నార్సింగి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం 9, 17 వ వార్డులకు గ్రామసభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల కొరకు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా పాలన గ్రామసభలో 9వ వార్డుకు సంబంధించి రేషన్ కార్డులు 92, ఇందిరమ్మ ఇండ్లు 51, అడిషనల్ 17 మొత్తంలో 160 దరఖాస్తులు రావడం జరిగింది. 17వ వార్డుకు సంబంధించి 71 రేషన్ కార్డులు, 96 ఇందిరమ్మ ఇండ్లు, అడిషనల్ 23 దరఖాస్తులు రావడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకే సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ కిరణ్, మహేందర్ వార్డ్ ఆఫీసర్లు మంజుల, శ్యామ్ గౌడ్, మున్సిపల్ స్టాఫ్ అనూష ,మధుసూదన్ రెడ్డి మహమూద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకోవాలి

**మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 22/అక్షరం న్యూస్: రేషన్ కార్డులు ఇండ్లు లేని నిరుపేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ అన్నారు బుధవారం 3వవార్డ్ లో ప్రజాపాలనలో భా గంగా గ్రామసభలో ఆయనపాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పాలనలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇం డ్లనుఅందజేస్తామనిఅన్నారు ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నా యకుడుయూనుస్ తదితరులు పాల్గొ న్నారు

## మున్నూరు కాపు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మెంగని మనోహర్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -22(అక్షరం న్యూస్ )

మున్నూరు కాపు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మెంగని మనోహర్ ను నియమిస్తు రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మంగళవారం నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న మున్నూరు కాపులు అన్ని రంగాలలో ఎదిగేటట్టుగా మున్నూరు కాపుల అభివృద్ధి కొరకు పనిచేస్తూ మున్నూరు కాపుల హక్కుల కోసం పోరాడుతామన్నారు. రానున్న రోజులలో మున్నూరుకాపులు రాజకీయంగా ముందుకు పోవడానికి తనవంతుకృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాసం రత్నాకర్, బిసి సంఘము జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఓ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ వహీద్ బేగ్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.22/ అక్షరం న్యూస్‌బీ స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్ వహీద్ ఎన్నికయ్యారు. జోనల్ సెక్రటరీ హమ్మద్ మరియు జోనల్ అడ్వైజరీ కౌన్సిల్ మెంబర్ ఆశ్వాఖ్ , జోనల్ అడ్వైజరి కౌన్సిల్ మెంబర్ ఫహీం అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సంద్భంగా వహీద్ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న ఎస్. ఐ.ఓ రాష్ట్ర మరియు జోనల్ మెంబర్స్ కు కృతజ్ఞతలు తెలుపుతూ... నేను విద్యార్థులతో కలిసి డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు చెడు అలవాట్లు గురికాకుండా తనవంతు కృషి చేస్తానని , విద్యార్థుల్లో విద్యపై పట్టు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థుల్లో నీ నైపుణ్యతను వెలికితీసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాము మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట్ వార్డు కార్యాలయం, నార్సింగి జెడ్పీహెచ్ ఎస్, కోకాపేట్ కమ్యూనిటీ హాల్, వట్టినాగులపల్లి వార్డు ఆఫీసులో నార్సింగి మునిసిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి, ప్రభుత్వ మార్గదర్శకాలు వార్డు ప్రజలకు వివరించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తు దారుల జాబితాని చదివి వినిపించారు. జాబితాలో లేని వారి నుండి నూతన రేషన్ కార్డు కొరకు, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు, నూతన పెన్షన్ కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోపాల విజయ్, స్థానిక కౌన్సిలర్లు శివారెడ్డి, ఆదిత్య రెడ్డి, బొల్లి యాదమ్మ,కె.లక్ష్మి ప్రవల్లిక, గోపాల సునిత, వల్కే విజేత, కే.ఉషా రాణి, కో-ఆప్షన్ మెంబర్లు వల్కే ప్రశాంత్ యాదవ్, వివిధ పార్టీ నాయకులు, తహశీల్దార్ గండిపేట, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందులో మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, TGIDC చైర్మన్ మువ్వా పర్యటన..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరంన్యూస్)

ఇల్లందు : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లందు నియోజకవర్గంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఐటీడీఏ పీవో రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇల్లందు పట్టణం లలితాపురంలో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ సర్కిల్ లో బుగ్గవాగు సుందరీకరణకు, అలాగే మున్సిపల్ గెస్ట్ హౌస్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ లో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం 22వ వార్డులో సీసీ రోడ్లు నిర్మాణానికి, గోవింద్ సెంటర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పాకాల రోడ్డు పై సెంట్రల్ లైటింగ్ అండ్ డివైడర్స్ ను ప్రారంభించారు.

## హామీలు అమలు చేయలేకే సర్వేల పేరుతో కాలయాపన రావుల కోళ్ల నాగరాజు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 22/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారని, ఎంతమంది లబ్ధిదారులను గుర్తించారని అధికారులపై బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుందని తెలిపారు. ఒకవైపు సర్వేల పేరుతో ప్రభుత్వ ధనం వృధా.. మరోవైపు అప్లికేషన్ల పేరుతో ప్రజాధనాన్ని ప్రభుత్వం వృధా చేస్తుందన్నారు. ఉత్తుత్తి సర్వేలు చేసి ఎందుకు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకున్నాక ఇప్పుడు గ్రామసభల్లో మళ్లీ ఎందుకు ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం ప్రత్యేకంగా తీసుకున్న దరఖాస్తులు ఏమయ్యాయన్నారు. బూటక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి వాగ్దానాలు అమలు చేయలేక, తప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని, ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇది జీర్ణించుకోని కాంగ్రెస్ నాయకులు మైకు లాక్కొని ఎదురుదాడి చేయడం హేయమైన చర్య, ప్రజల తరఫున 6 గ్యారంటీలు అమలయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, నిరంతరం ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటామని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

- ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ పై స్పష్టమైన హామీ ఇవ్వాలి :భూక్యా రమేష్
- 35 వార్డులో ప్రజా ప్రతినిధులపై, అధికారులపై తిరగబడ్డ ప్రజలు.
- పోలీసుల తో నడిచిన ఇందిరమ్మ సభ....అధికారులను నిలదీసిన సీపీఎం నేతలు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/జనవరి.22/ అక్షరం న్యూస్‌బీఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలనీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ పై స్పష్టమైన హామీ ఇవ్వాలనీ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక 35 వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని , ఇండ్లు ఉన్నవారికె వచ్చాయని, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణం ప్రజలు ఎదుర్కొంటున్న రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని ,దరఖాస్తుదారులకు జవాబుదారితనం గా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న క్రమంలో ,సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని, అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని, వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్యా రమేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు ,హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- పెద్దపల్లి బిడ్డకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అవకాశం వచ్చింది
- ఆశీర్వదించి గెలిపించండి
- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య.



పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 22 అక్షరం న్యూస్

తానై ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య హామీ ఇచ్చారు. తన స్వగ్రామం బందంపల్లిలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించేందుకు ముందుంటానని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన 317 జీఓ రద్దు చేయాలని ఆనాడు నేటి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆద్వర్యంలో ఉధృత పోరాటం చేయడంతో పరిష్కార దిశగా అడుగులు పడ్డాయని గుర్తు చేశారు. సేవ చేయడానికి ముందుకు వచ్చానని, ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయా జిల్లాల్లోని ఉపాధ్యాయులు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దర్శనం అనంతరం మొదటిసారిగా స్వగ్రామం బందంపల్లికి వచ్చిన మల్క కొమురయ్య బీజేపీ నాయకులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో మల్క రాజేశం, శిలారపు పర్వతాలు, కావేటి రాజగోపాల్, ఉప్పు కిరణ్, రాజం మహంత కృష్ణ, సత్యనారాయణ, శంకర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో సీసీరోడ్డుకు శంకుస్థాపన చేసిన నాయకులు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 తల్లాడ ,(అక్షరంన్యూస్)

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నిధులతో మంజూరైన సీసీ రోడ్లకు బుధవారం శంకుస్థాపన చేశారు. తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామంలో ఈజీఎస్ విధులు ద్వారా 6.50 లక్షల సీసీ రోడ్డుకు గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి) పొన్నం కృష్ణయ్య శంకుస్థాపన చేశారు. బండి నాగేశ్వరరావు ఇంటి నుండి ఈ రోడ్డు వేయనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్డు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సూదా నరసింహారావు, శనక్కాయల నాగయ్య, నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలను విడుదల చేయాలి ..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా 22 (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక మండల కేంద్రంలో సిరిపురం

మేజర్ కు సాగర్ నీళ్లని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి స్థానిక ఎన్ఎస్పి అధికారి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ వారబందీ పద్ధతిలో పంటలు ఎండిపోతున్నాయని నీళ్లు వదిలిన సమయంలో కూడా తక్కువగా మోతాదు లో వదలడం వలన పొలాలకు నీళ్లు సరిగ్గా అందటం లేదని ఫలితంగా వరి మెట్టపైర్లు ఎండిపోతున్నాయి సాగర్ లో నిండుగా నీళ్లు ఉన్న అస్తవ్యస్తంగా ఉన్న ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని వెంటనే సంబంధిత అధికారులు వారబందీ పద్ధతిని ఎత్తివేసి విరామం లేకుండా నీళ్లను ఇచ్చి రైతుల పంటల కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణ కృష్ణయ్య సీనియర్ నాయకులు సాయన్న ప్రకాష్ రావు అయినాల రామలింగేశ్వర రావు పులి కృష్ణయ్య అనుమలు కృష్ణయ్య కర్లకంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తమిళ యాక్టర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉండరు

**నేనిక్కడ పనిచేయకపోవచ్చు : గౌతమ్ వాసుదేవ్ మీనన్**

తెలుగు, తమిళం, మలయాళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్ర డక్షన్ అవసరం లేని సెలబ్రిటీ గౌతమ్ వాసుదేవ్ మీనన్. యాక్టర్‌గా, స్క్రీన్ రైటర్‌గా, డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మలయాళ చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్. మమ్ముట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీ జనవరి 23న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు గౌతమ్ మీనన్. నిజం చెప్పాలంటే సినిమాలకు భారీ బడ్జెట్ అవసరం లేదు. మంచి కంటెంట్ అనేది పరిగణలోకి వస్తుంది. రూ.100 కోట్ల సినిమాలు తెరకెక్కించేందుకు బదులు రూ.10 కోట్ల బడ్జెట్‌తో పది సినిమాలు నిర్మించడంపై ఫోకస్ పెట్టాలన్నాడు. చాలా మంది తమిళ యాక్టర్లు స్క్రిప్ట్‌తో సంబంధం లేకుండా హై బడ్జెట్ సినిమాలపై పనిచేసేందుకు ఇష్టపడుతుంటారన్నాడు గౌతమ్ మీనన్. నాకొక అవకాశం ఇస్తే.. కథలతో మొదలు.. ప్రతీ విషయాన్ని మాలీవుడ్‌కు తీసుకొస్తా. ఆ కథల్లో సగానికిపైగా సినిమాలు తమిళంలో తెరకెక్కించబడవు. ఒక సినిమా మలయాళంలో సక్సెస్ అయితే దాన్ని కోలీవుడ్‌లో రీమేక్ చేస్తారు. కానీ తమిళ యాక్టర్లు మాత్రం అలాంటి ఒరిజినల్ స్క్రిప్ట్‌ను చేసేందుకు ఎప్పుడూ ఒకే చెప్పరు. ఈ ప్రకటన తర్వాత నేను తమిళ సినిమాల్లో పనిచేయలేకపోవచ్చంటూ కోలీవుడ్‌లో ఉన్న పరిస్థితుల గురించి చెప్పుకొచ్చాడు గౌతమ్ మీనన్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## సైఫ్ అలీఖాన్ భద్రత పటిష్ట భద్రత

పాపులర్ బాలీవుడ్ యాక్టర్ రోనిత్‌రాయ్ సెక్యూరిటీ ఏజెన్సీకి అప్పగింతబాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్‌పై ఈనెల 16న దాడి జరిగిన విషయం తెలిసిందే. నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ సైఫ్ అలీఖాన్ ఇంటికి చోరీకి వెళ్లి అతడిపై ఆరుసార్లు కత్తితో పొడిచాడు. కుటుంబసభ్యులు సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించగా.. ఆరు రోజుల చికిత్స అనంతరం మంగళవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు డాక్టర్లు సూచించారు.

# చిత్రోదయం

## వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ




కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## పోక్సో కేసులో నటుడు పరారీ



పోక్సో కేసులో పరారీలో ఉన్న మలయాళ నటుడు కేఆర్ జయచంద్రన్‌పై కేరళ పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నాలుగేళ్ల బాలికపై అత్యాచారం చేశారంటూ ఆయనపై ఆరోపణలున్నాయి. గతేడాది కోజికోడ్‌లోని కసాబా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయనపై కేసు నమోదైంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. లైంగిక దాడి, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలను మోపారు. ఈ కేసులో అరెస్టు చేయకుండా జయచంద్రన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతకు ముందు కోజికోడ్ సెషన్స్ కోర్టు సైతం బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ క్రమంలో జయచంద్రన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు కోజికోడ్ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన పరారయ్యారు. ఈ క్రమంలోనే పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఆయన గురించి సమాచారం తెలిస్తే కోజికోడ్‌లోని కసబా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## విదేశాల్లో ప్లేయర్లకు ఫ్యామిలీ సపోర్ట్ ఎంతో అవసరం

**ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్**

గత మ్యాచ్‌ల ఫలితాల దృష్టిలో ఉంచుకుని టీమ్‌ఇండియాను మెరుగుపరిచేందుకు బీసీసీఐ తాజాగా నయా రూల్స్?ను తీసుకొచ్చింది. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వాటిని త్వరలోనే అమలు చేసేందుకు సిద్ధమైంది. 10 పాయింట్లతో కూడిన రూల్స్ పట్టికను సెంట్రల్ కాంట్రాక్టు ప్లేయర్లకు బీసీసీఐ పంపించింది. వాటిని బ్రేక్ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించింది. ప్రతి ఒక్క ఆటగాడు దేశవాళీ క్రికెట్లో తప్పనిసరిగా ఆడటం ఈ కొత్త రూల్స్‌లో మెయిన్?ది కాగా, విదేశాల్లో పర్యటనల సమయంలో క్రికెటర్ల వెంట ఫ్యామిలీ మెంబర్స్ రావడంపై లిమిట్స్ పెట్టడం మరో రూల్?. లాంగ్ టూర్?లో వైఫ్, పిల్లలు రెండు వారాలు మాత్రమే ఉండొచ్చుని, చిన్న సిరీస్?లో మాత్రం కేవలం వారం రోజులు మాత్రమే వారు ఉండేందుకు పర్మిషన్ ఉంటుంది. అయితే కుటుంబ సభ్యుల ప్రయాణం గురించి సెక్రటరీతో మాట్లాడాలని, ప్లేయర్లు తనను అడుగుతున్నారంటూ కెప్టెన్ రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు ప్రకటన సందర్భంగా అన్నాడు. ఇక ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జనవరి 22న ఈడెన్ గార్డెన్స్ (కోల్‌కతా)లో తొలి మ్యాచ్ జరగనుంది. ఈ క్రమెలో టీ20, వన్డే సిరీస్ కోసం భారత్?కు వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ బీసీసీఐ తీసుకొచ్చిన కొత్త రూల్స్?పై స్పందించాడు. అంతర్జాతీయ పర్యటనల సమయంలో ప్లేయర్లకు ఫ్యామిలీ సపోర్ట్ ఉండటం ఎంతో ఇంపార్టెంట్? అని పేర్కొన్నాడు. “ఇది (క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యులు రావడం) ఎంతో ముఖ్యమైన విషయమని నేను భావిస్తున్నాను. మనం ఇప్పుడు మోడ్రన్? వరల్డ్?లో జీవిస్తున్నాం. విదేశీ పర్యటనల్లో క్రికెటర్లు తమ ఫ్యామిలీలతో కలిసి ట్రావెల్? చేస్తే బాగుంటుంది.

## రెండోరోజూ కొనసాగుతున్న ఐటీ సోదాలు

**సుకుమార్ ఇంటితోపాటు కార్యాలయాల్లోనూ సోదాలు**

హైదరాబాద్‌లో రెండో రోజూ ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. తాజాగా పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంటితోపాటు ఆఫీసులో కూడా తనిఖీలు చేపట్టారు. పుష్ప 2 సినిమాకు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్, ఆదాయ వనరులు తదితర డాక్యుమెంట్లను పరిశీలించారు. పుష్ప 2కు సుకుమార్ తీసుకున్న రెమ్యునరేషన్.. ఇందుకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఐటీ అధికారులు ఇప్పటికే మంగళవారం ఉదయం నుంచే హైదరాబాద్‌లోని 8




చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర విషయాలపై దిల్ రాజును ప్రశ్నించగా.. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

## వీల్‌చైర్‌పై రష్మిక

**త్వరగా కోలుకోవాలని అభిమానుల పోస్టులు**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌చైర్‌పై దర్శనమిచ్చారు.



కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌చైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# క్రీడోదయం

## రంజీ మ్యాచ్‌లో రోహిత్ చెలరేగుతాడు



**ముంబై ఇండియన్స్ కెప్టెన్ అజింక్య రహానే**

పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు వెటరన్ బ్యాటర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ అజింక్య రహానే అండగా నిలిచాడు. జమ్ముకశ్మీర్‌తో జరిగే రంజీ మ్యాచ్‌లో రోహిత్ రాణిస్తాడని, ఫామ్ అందుకుంటాడని తెలిపాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. 5 ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సిరీస్‌ను టీమిండియా 1-3తో కోల్పోయింది. ఈ ఘోర పరాజయం నేపథ్యంలో బీసీసీఐ.. ఆటగాళ్లకు 10 కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. అందుబాటులో ఉండే టీమిండియా ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే రూల్ పెట్టింది. దాంతో రోహిత్ శర్మ రంజీ ట్రోఫీ ఆడేందుకు సిద్దమయ్యాడు. ముంబై తరఫున జమ్ముకశ్మీర్‌తో గురువారం నుంచి ప్రారంభమయ్యే మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. 10 ఏళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడనున్నాడు. 2015లో ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ చివరిసారిగా ఆడాడు. జమ్ముకశ్మీర్‌తో మ్యాచ్ నేపథ్యంలో ముంబై కెప్టెన్ అజింక్యా రహానే బుధవారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా రోహిత్ శర్మ రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు. ‘రోహిత్ శర్మ పరుగుల ఆకలితో పాటు బాగా రాణించాలనే పట్టుదలతో ఉన్నాడు. ఒక్కసారి ఫామ్ అందుకుంటే అతను చెలరేగుతాడు. ప్రాక్టీస్ సెషన్స్‌లో రోహిత్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. పేలవ ఫామ్ అనేది ప్రతీ ఆటగాడి జీవితంలో సాధారణ విషయమే. అయితే రోహిత్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ అతని వ్యక్తిత్వం అలానే ఉంటుంది. అతని వ్యవహార శైలి కూడా చాలా కూల్‌గా ఉంటుంది. తన ఆట గురించి అతనికి బాగా తెలుసు. కాబట్టి ఎవరూ అతనికి బ్యాటింగ్ ఎలా చేయాలో చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి టచ్‌లోకి వస్తే పరుగుల మోత మోగిస్తాడు. అతను ఏ మాత్రం మారలేదు.’అని రహానే చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ రీఎంట్రీతో ఈ రంజీ మ్యాచ్‌కు విపరీతమైన క్రేజీ ఏర్పడింది. ఈ మ్యాచ్ జరిగే మైదానంలో ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. సీట్ల సంఖ్యను కూడా పెంచారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609